VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

6 పేజీలు 6 సయంపైసలు విజ్ఞప్తి నెం. 193

విశాలాంధ్ర

సంపుటి 7 * విజయవాడ గురువారం జ్యేష్ఠం 22-1880 [జూన్ 12-1958] * సంచిక 82

పత్రికా రచయితల వేతనాలపై బిల్లు

న్యూఢిల్లీ, జూన్ 11

పత్రికా రచయితల వేతనాల మరియు సర్వీసు రాష్ట్రాల విభజనని క్రమంలోనే ప్రవేశపెట్టిన ప్రభుత్వమే త్వరలో వీరి వేతనాల విషయంలో ఒక ప్రత్యేక బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నదని మంత్రిగారు తెలిపారు.

కిల్రాజోన్

ఎలెక్ట్రికల్ సిస్టమ్ క్లీనింగ్

1 బాటిల్ సీసా 75 న. పై.

వెస్టర్న్ ఇండియా కెమికల్ కో.,

బొంబాయి - 2

డిగోల్ ప్రభుత్వాన్ని ధిక్కరిస్తూ ఆల్జీరియాలో ఫాసిస్టుల తీర్మానం

మున్సిపల్ ఎన్నికలు జరపటానికి వీల్లేదని ప్రకటన

ఫ్రాన్సులోని రాజకీయపార్టీలన్నీ రద్దుకావాలని డిమాండ్

ఆల్జీర్స్, జూన్ 10

ఫ్రెంచి ప్రధాని డిగోల్ రూపొందించిన ఆల్జీరియా మున్సిపల్ ఎన్నికల పథకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆల్జీరియా ఫాసిస్టు "ప్రజాక్షేమ సంఘం" ఈ వేళ తీర్మానించింది.

ఆల్జీరియా అంతటా నెల రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరుపుతామని డిగోల్ ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

ఆల్జీరియా "ప్రజాక్షేమసంఘం" ఈవేళ ఆల్జీర్స్‌లో సమావేశమై, ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంలోని ప్రధానాంశాలు ఇవి:

ఆల్జీరియాలో మున్సిపల్ ఎన్నికలు జరిపే తరుణం ఇంకా రాలేదు. వెంటనే ఎన్నికలు జరపటం ప్రమాదకరం.

ప్రస్తుతం ఆల్జీరియాలో అశాంతిలో వున్న వాతావరణాన్ని వెంటనే రద్దు చేయాలి. ఆల్జీరియా భూభాగాన్ని సంపూర్ణంగా ఫ్రాన్సులో వంతీనం చేయాలి కేవలం ఆల్జీరియాలోని ఫ్రెంచివారిని ముస్లిములను ఏకీకృత పరిచినంత మాత్రాన సరిపోదు.

ఫాసిస్టుల సారథ్యంలో కలసి ఆల్జీరియా "ప్రజాక్షేమ సంఘం" చేసి. ఈ తీర్మానాన్ని ఫ్రెంచి స్వసేనాని జనరల్ రావుల్ సలాన్ కూడా ఆమోదించారని 'ప్రజాక్షేమ సంఘం' ప్రతినిధి ఒకరు పత్రికలవారికి తెలిపారు.

ఈ "ప్రజాక్షేమ సంఘం"లో ఆల్జీరియాలోని ఫ్రెంచి గెరిల్లా సేనల అధిపతి జనరల్ జాక్వేమ్సు వైమానిక అధిపతి జనరల్ ఎడ్మాండ్ కూడా సభ్యులన్న సంగతి పాఠకులకు తెలిసేవుంటుంది.

"ప్రజాక్షేమసంఘం" ఆమోదించిన తీర్మానంలోని మరి కొన్ని విశేషాలు:

ఫ్రాన్సులో యేర్పాటు చేసిన "ప్రజాక్షేమ సంఘాలను" ఈ సంఘంవారు పూర్తిగా బలపర్చుతారు

ఫ్రాన్సులో రాజకీయ పార్టీలన్నింటినీ రద్దుచేయాలి. ఫ్రాన్సులో జనవాక్యసేకరణ జరగడానికిముందు ఆల్జీరియాలో మున్సిపల్ ఎన్నికలు జరపటం ప్రమాదకరం కనుక ఈ ఎన్నికలను మేముప్రతిఘటిస్తాం. ఈ విషయంలో రాజీకి ఏ మాత్రం తావులేదు

ఈ తీర్మానాన్ని ఫాసిస్టు సంఘం వారు ప్రధాని డిగోల్‌కు పంపించారు.

అగ్నిబాధితులకు రైల్వే శాఖ సహాయం

విజయవాడ, జూన్ 10

మొన్నటి అగ్నిప్రమాదంలో నష్టపడిన రైల్వే ఉద్యోగులకు ఒక రోజుకి రు. 150/- ఉచితంగా ఇవ్వాలని దక్షిణ రైల్వేజాతీయోద్యమ నిశ్చయించారు. అగ్నిబాధితులకు ఆర్థిక సహాయం చేయవలసిందిగా రైల్వే అధికారులకు దక్షిణరైల్వే ఉద్యోగుల సంఘం చేసుకొన్న విజ్ఞప్తిపై అధికారులు పై నిర్ణయం చేశారు.

ఈ ప్రమాదంలో సుమారు 300 పాకలు దగ్ధమయ్యాయనీ, ఒక రైల్వే కార్మికుడు మంటల కాహుతి అయ్యాడని పాఠకులకు తెలుసు.

రు. 150/- గ్రాంటు కాక, వీరందరికీ తలా 1 నెల వేతనం అడ్వాన్సుగా ఇచ్చి ఉచిత భోజన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారు.

అనంతపురంలో గోడలుకూలి 4 గురి మరణం

హైద్రాబాద్, జూన్ 10

అనంతపురం పాతపూరంలో సంతబజారులో గత వారాల్లో మున్సిపల్ పెద్ద గోడలు కూలి 1 గురు మరణించారనీ, 8 మందికి గాయాలు తగిలాయనీ ఇక్కడికి వార్త అందింది. ఇందులో 18 ఏళ్ళ శిక్షకుడ్డే, అమె ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పెద్ద గాలి కానగా వడగాలితో వీరంతా పెద్దుకింద తలదాచుకోవడానికి వెళ్ళారు. కాని వెంటనే గాలి ఉధృతంతో పైకప్పు ఎగిరిపోయి గోడలు కూలాయి. తెబ్బలు తిన్నవారు ఆసుపత్రిలో చేరి కోలుకొంటున్నారు.

విజయవాడ ఉష్ణోగ్రత

విజయవాడలో నేడు ఉష్ణోగ్రత 114 డిగ్రీలకు చేరింది.

ఆల్జీరియాలో మున్సిపల్ ఎన్నికలు

అనుకొన్న ప్రకారం జరిగితీరుతాయని డిగోల్ ప్రతినిధి ప్రకటన

పారిస్, జూన్ 10

ఆల్జీరియా విషయంలో జనరల్ డిగోల్ ప్రకటించిన విధానానికి ఇంక తిరుగుడు. అనుకొన్న ప్రకారం మున్సిపల్ ఎన్నికలు ఈ వేళంగిలోనే జరిగితీరుతాయి అని డిగోల్ ప్రతినిధి ఒకరు నేటిరాత్రి ప్రకటించారు.

అల్జీరియాలో రాజ్యాంగ చట్టంపై జనవాక్య సేకరణ జరగడానికి ముందు ఈ మున్సిపల్ ఎన్నికలను జరపడం చాలా ప్రమాదకరమని ఆల్జీరియా ఫాసిస్టు "ప్రజాక్షేమ సంఘం" వారు తీర్మానించారు. ఈ తీర్మానాన్ని చూసిన మీదటనే డిగోల్ ప్రతినిధి ఆ ప్రకటన చేశాడు.

"ప్రజాక్షేమ సంఘం" అధ్యక్షులు ఈ తీర్మానాన్ని ఆల్జీరియా గవర్నరుకూడా ఆమోదించినట్లు అనే పత్రికా ప్రతినిధితో మాట్లాడుతూ ప్రకటించారు. కాని ఇది తప్పు ప్రకటన అనీ, తాను దాన్ని ఆమోదించలేదనీ ఆల్జీరియా గవర్నరు రావుల్ సలాన్ టెలిఫోన్‌లో డిగోల్‌కి చెప్పారు.

ఆల్జీరియాలోకూడా "ప్రజాక్షేమ సంఘం" ప్రతినిధి ఒకరు ఈ పొరపాటును అంగీకరిస్తూ ప్రకటన చేశారు.

జనరల్ సలాన్ లావాయ్‌డు సాన్డ్ అనే పత్రికా ప్రతినిధితో మాట్లాడుతూ దేశరక్షణతటా ఎన్నికలను చాలా భద్రంగా జరపడం సాధ్యమన్నారు. తరుణక్షణ కల్పించడానికే స్వేచ్ఛగా వోట్లు లెక్కగుతుందనే హామీ ఇవ్వడానికి కావలసిన సిబ్బంది తయారుందన్నారు

ప్రజాక్షేమ సంఘంవారు చేసిన తీర్మానాన్ని చూస్తే ఆ సంఘంలోని అతివాదులకు జనరల్ డిగోల్ కి ముందు పేచీ ఏర్పడనున్నట్లు కనిపిస్తోందని రాజకీయ వర్గాలవారంటున్నారు.

అయితే జనరల్ డిగోల్ మాత్రం ఈ తీర్మానాన్ని ఎక్కువ ఖాతిరు చేయడంలేదనీ "ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదం వుండడం సహజమే"నని ఆయన వ్యాఖ్యానించారనీ చెబుతున్నారు.

ప్రజాక్షేమ సంఘం ప్రతినిధి ఒకరు నేటిఉదయం పత్రికలవారితో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"జనరల్ డిగోల్‌పై యుద్ధ ప్రకటన చేయడం ఈ తీర్మాన ఉద్దేశ్యంకాదు. ఇది ఆయనపై సవాలులాంటిది కూడా కాదు."

"ఇక్కడి ప్రజల జీవితానికి సంబంధించిన సమస్యల విషయంలో ఒక నిర్ణయం జరిగింది. దీనివల్ల ఇక్కడి ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చేశాం, అంతే."

హిందూస్తాన్ ఫ్యాక్టరీవారికి కరువు భత్యం హెచ్చింపు

బెంగుళూరు, జూన్ 10

ప్రభుత్వం నిర్వహిస్తున్న హిందూస్థాన్ వైమానిక కర్మాగారంలో పనిచేసే ఉద్యోగులకు కరువు భత్యం హెచ్చిస్తూ పారిశ్రామిక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అంగీకరించింది.

ఇందువల్ల నూరురూపాయల వరకు జీతం వచ్చే వారికి ఆరురూపాయలు, 101 నుండి రు 250 వరకు జీతం వచ్చేవారికి 5 రూపాయలూ కరువు భత్యం పెరుగుతుంది. ఈ పెరుగుదల '57 జూలై నెలనుండి అన్వయిస్తుంది.

ఐతే, ఇంతే అద్దే అలవెన్సు విషయంలో, ప్రభుత్వం నిర్వహిస్తున్న టెలిఫోన్ పరిశ్రమలలో పనిచేసేవారికి పారిశ్రామిక న్యాయస్థానం ఏ తీర్పు చెప్పితే అందుకు తాము బద్ధులై ఉంటామని, ఇరుపక్షాలవారు అంగీకరించారు. కాబట్టి ఈ విషయమై న్యాయస్థానం తీర్పుచెప్పలేదు.

మైసూరురాష్ట్రంలో పోలీసుకాల్పులవల్ల ఒకరి మరణం

బెంగుళూరు, జూన్ 10

ఉత్తర కెనరాజిల్లాలోని భక్తులు పక్క రెండుపర్గాలకు చెందిన ముస్లిముల కొట్లాట సందర్భంలో, పోలీసులు జోక్యం చేసుకోవలసి వచ్చిందనీ, పోలీసుల తుపాకి కాల్పులవల్ల ఒకరు మరణించారనీ, మరి ఇద్దరికి గాయాలు తగిలాయనీ అధికారి యుతంగా తెలియవచ్చింది.

ఒక వివాహ సందర్భంలో ముస్లిములమధ్య కొట్లాట ప్రారంభమై పట్టణంలో అల్లరులు చెలరేగాయట. ఇరువైపులవారు ఒకరిపై ఒకరు రాళ్ళు వర్షం కురిపించడం మొదలుకు దురాగతాలకు దిగారట. అందువల్ల పోలీసులు తుపాకులు కాల్చారని అధికారు లెవరు తెలిపారు. అల్లరులలో బ్లాక్ కాక్ స్టేబులుకు ఇద్దరు పోలీసులకు గాయాలు తగిలాయి

మనిషి మనస్తత్వం మారినప్పుడే సంపద సద్వినియోగం సాధ్యం

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఉద్ఘాటన

అరుణోదయ నాట్యమండలి 13 వ వార్షికోత్సవాల్లో ప్రసంగం

విజయవాడ, జూన్ 11

మనిషి మనస్తత్వం మారనిదే ఎంత సాంకేతికాభ్యుదయం సాధించినప్పటికీ ఫలితం వుండబోదని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ నేడిక్కడ అరుణోదయ నాట్యమండలి పదమూడవ వార్షిక మహాసభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

మహా శిల్పాలన్నీ సమాధి అవస్థలోనే సృష్టి అయ్యాయనీ అందుకని ఏ కళా సృష్టికైనా, ఏ కాగ్రత, సమాధి అవసరమనీ ఆయన అన్నారు. ఈ సందర్భంలో ఆయన కాళిదాస శాకుంతలంలో ఒక ఉదంతాన్ని పేర్కొన్నారు. దుష్యంతుడు ఒక చిత్రం రచన కుపక్రమిస్తాడు. కాని పూర్తి చేయలేకపోతాడు. దానికి కారణం శిథిల సమాధి అని పేర్కొంటాడు.

కేవలం ఉపన్యాసాలవల్ల దేశం బాగుపడదనీ, ప్రతివారూ తమ తమ కర్తవ్యాలను నిర్వహించినప్పుడే దేశం అభివృద్ధి పొందుతుందనీ శ్రీ రాధాకృష్ణ చెప్పారు. "క్రియా వాదేవ ప్రబ్రూహి" అంటే కర్తవ్యాన్ని నిర్వహించినవాడే నిపుణుడైన వైద్యుడు అన్నారు. ఆయనింకా ఇలా అన్నారు:

విద్యా విజ్ఞానం, తద్వారా క్రియాశీలం చాలా ముఖ్యం - మనం డాములు నిర్మించవచ్చును. పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు కట్టవచ్చును. కాని మనిషి మనస్తత్వాన్ని మార్చలేనంతవరకు వాటివల్ల పెద్ద ప్రయోజనం వుండదు.

అమెరికా - రష్యాలకు సాంకేతికాభ్యుదయం ఏమి కొరవడింది? అయినా అంతా నిరంతర భయభీత వాతావరణంలో బ్రతుకుతున్నారు. లేపేయవుతుందో ఎవరికీ తెలియడం లేదు. మన శాస్త్రవిజ్ఞానాన్నంతని సద్వినియోగం చేస్తే ప్రపంచజనావళి కంతకీ తిండి పెట్టగలుగుతాం.

మనకు భౌతికసంపద విజ్ఞాన సంపద కావలసినంత వుంది కాని లేనిదేమిటి? సద్భావం ఒక్కటే కొరవడింది ఒకరంటే ఒకరికి ద్వేషం వుంది. దానివల్ల భయం జనిస్తోంది.

మనం నిర్వచించిన పంచశీలాలను మనమే ఆచరణలో పెట్టలేకపోతున్నప్పుడు - వాటిని ప్రపంచానికి బోధించి ఏమిలాభం.

బుద్ధుడు అంతర్జాతీయ నైతిక సూత్రాల గురించి పట్టించుకొనలేదు. మనిషి మనస్తత్వం మారడానికి పంచశీలాలు దోహదపడుతుందని అన్నాడు. అహింస, బ్రహ్మచర్యం, సత్యవాక్కు, ఇంద్రియ నిగ్రహం మనం ముందు ఆదర్శాలు పెట్టుకొని మనలో ప్రతివారిలోనూ తమ సత్ప్రవృత్తి వుంది. సత్యం కూడా వుంది. ప్రతివారికీ స్వార్థం, అధికారదాహం బాసిపోయాయి. సేవాభావం నశించింది. రాజకీయాల్లో కుట్రలు, కుహకాలు పెరుగుతున్నాయి ఈ స్థితి ఇలాగేవుంటే సర్వనాశనం తప్పదు.

ప్రధాని ఇటీవలనే పదవిని విమించు కొందామని కొన్నారు కాంగ్రెసుసంస్థ పాడై పోయింది. ప్రభుత్వ యంత్రం పాడైపోయింది చుట్టుపక్కల ఎటు చూసినా అంతా భ్రష్టం. ఇలాంటి స్థితిలో పదవిలో వుండి ఏం లాభం అని ప్రధాని భావించారు. ఆయనలా భావించడానికి కారణం ఎవరు? దానికి కారణం మనమే. గాంధీజీ దేన్నయినా సహిస్తానని కాని కుట్రను సహించలేనన్నారు కాని గాంధీజీ వారసులమని చెప్పుకొనే మనం ఆ కుట్రల్లో మునిగి తేలుతున్నాం. గాంధేయ సిద్ధాంతాలను విస్మరిస్తున్నాం. ఈ విషయంలో ఆత్మవిమర్శ చేసుకోవాలి. నిస్వార్థసేవ చేస్తున్నామా లేదా అని ప్రశ్న వేసుకోవాలి. దీనికి వచ్చే జవాబుమీదే మన దేశ భవిష్యత్తు ఆధారపడివుంది.

నే నిటీవల అమెరికాలో కొలంబియా యూనివర్సిటీలో మాట్లాడినప్పుడే చెప్పాను. మీరు ఇతరులను గౌరవించండన్నాను. రష్యా వారిని నమ్మండి, వారిపై అనుమానం, అపనమ్మకం, ద్వేషం పెంచుకోకండి అని చెప్పాను. ఇలా ఎవరికి తోచిన విధంగా వారు ఆలోచించి కళలను అనేక చిత్తవంస్కారానికి తోడ్పడతాయి. "ఉత్కృష్ట సంస్కృతిర్వా శిల్పాని" అన్నారు. కళా సృష్టికి ఏకాగ్రత, సమాధి అవసరం. మనిషి అంతర్ముఖుడై ఆలోచించి ఆలోచించి కళను సృష్టిస్తాడు.

భారతీయ నాటకాలకు శతాబ్దాల సత్సంప్రదాయం వుంది. ప్రపంచంలోకెల్లా ఉన్నతమైనవి భారతీయ నాటకాలే క్రీస్తుకు పూర్వం 500 ల నుంచి ఉదాత్తమైన భారతీయ నాటకాలు ఆవిర్భవించాయి. ఈనాడు ఆ స్థాయిలో రాయలేక పోతున్నామంటే దానికి కారణం శిథిలసమాధే

ఇప్పటి మన మెదళ్ళు ఫోటోప్లేట్లులాగా తయారయ్యాయే కాని ఆలోచనాకేంద్రములుగా లేవు. స్వతంత్ర ఆలోచన కొరవడింది. స్వతంత్ర ఆలోచన లేనివాడు ఉదాత్త కళా సృష్టికాదు అని డాక్టర్ రాధాకృష్ణ అన్నారు.

శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు కృతజ్ఞతలు తెలియజేశారు.

పౌర సన్మానం

విజయవాడ, జూన్ 11

'విజయవాడ పురపాలక సంఘం నాకు 1927 లో ఒకసారి సన్మానం చేసింది. అప్పుడు శ్రీ విద్యాలయ స్నాతకోత్సవాలు లండన్‌లో జరిగాయి. అయినా ఇప్పుడు పట్టభద్రుడ్నైనందువల్లనూ, ఊరు చాలామారి పోవడంవల్లనూ, లోబోలు పరిస్థితులు స్వాతంత్ర్యం సంపాదించాయి' అని భారత రాష్ట్రపతి ఉపాధ్యక్షులు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ తమకు విజయవాడ పురపాలక సంఘం వారు నేడు ఉదయం లక్ష్మీటాకీసులో సమర్పించిన స్వాగత, జ్ఞప్తి పత్రాలకు కృతజ్ఞత తెల్పుతూ అన్నారు.

నేడు ఉదయం మెయిల్లో శ్రీ రాధాకృష్ణన్ ఇక్కడకు వచ్చారు. వారికి స్టేషన్లో ఘనమైన స్వాగతం ఇవ్వబడింది. పురవీధులలో పచ్చటి తోరణాలూ, ఆర్చీలు అలంకరించారు. ఉదయం 7-30 గంటలకు లక్ష్మీటాకీసులో ప్రారంభమైన అరుణోదయ సంగీత నాట్యమండలి వారి త్రయోదశ వార్షికోత్సవాలకు ఆయన అధ్యక్షత వహించారు. ఆ సందర్భంలోనే పురపాలక సంఘంవారు పౌరసత్కారం ఇచ్చి ఒక బంగారు పతకంతోనూ, నూతనవస్త్రాలూ, బంగినపల్లి మామిడి పండ్లతోనూ సత్కరించారు

కార్యక్రమం అరుణోదయ సంగీత బృందంవారి వందేమాతర గీతంతో ప్రారంభమైంది తర్వాత పురపాలక సంఘాధ్యక్షులు డాక్టరు పంధ్యాల దక్షిణామూర్తి స్వాగతం పలికారు. అరుణోదయవారు శ్రీ పేణుగొండల గీసిన గాంధీజీ చిత్రపటాన్ని ఉపాధ్యక్షులకు బహూకరించారు ఆ ఉదయం చిత్రకళానికి

(మిగతా 5 వ పేజీ)

నూజివీడులో ఘోరమైన అగ్ని ప్రమాదం

ఇద్దరి ప్రాణాలుబలి: 3 లక్షల ఆస్తినష్టం

వేయిఇళ్లుభస్మీపటలం: 4 వేలమందికి నిరాశ్రయం

['విశాలాంధ్ర' విలేఖరి]

నూజివీడు, జూన్ 10

నూజివీడుపట్టణంలో ఈ వేళ మధ్యాహ్నం సంభవించిన మహా దారుణమైన అగ్నిప్రమాదంలో ఇద్దరి ప్రాణాలు పోయాయి. దాదాపు వేయి యిళ్ళు భస్మీపటలమైయాయి. కనీసం రు. 3 లక్షల ఆస్తికి నష్టం సంభవించి వుండుందని అంచనా వేస్తున్నారు.

మధ్యాహ్నం పన్నెండు గంటల వేళ పైకెగసిన మంటలు సాయంత్రం 5 గంటలకుగాని చల్లారలేదు.

ఒకపురుషుడు, ఒక స్త్రీ మంటలకు ఆహుతి అయ్యారు. ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి. వారిని హాస్పిటల్‌లో చేర్చారు. అంతేగాక, 41 పశువులు మరణించాయి. 300 బస్తాల ధాన్యం, 30 పుట్లు పొగాకు, దగ్ధమై పోయాయి. కాలిపోయిన వెయ్యి యిళ్ళలో తొమ్మిదివందల యిళ్ళు పేదవారివి మిగిలినవి మధ్యతరగతి వారివి. మొత్తం ఒకటిన్నర పూడవుడు మంటలు విస్తరించాయి ఇప్పటికంటే నాలుగు బట్టి మొత్తం ఆస్తినష్టం 3 లక్షల రూపాయలని తేలుతోంది. నాలుగువేల మంది ప్రజలు నిలువనీడలేక అల్లాడిపోతున్నారు. యాదవులపేట, రంగాలపేట, సిఖ్ఖులపేట, కిలారిపేటలు ముఖ్యంగా ఈ అగ్నిప్రమాదానికి గురిఅయ్యాయి

లెబనాన్ కిల్లోలం

వాషింగ్టన్, జూన్ 10

వైట్ హౌస్ రిపబ్లిక్‌నుంచి లెబనాన్ తిరుగుబాటుదారులకు అపారంగా ఆయుధసామగ్రి చేరుతున్నట్లు తగినసాక్ష్యాధారాలున్నాయని అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ నేడు పత్రికా గోష్ఠిలో చెప్పారు

వైట్ హౌస్ రిపబ్లిక్ పత్రికలు, రేడియోకూడా లెబనాన్ ప్రజలను తిరుగుబాటుకు పురికొల్పుతున్నాయనీ, దీనికి తోడుగా ఆయుధాలు కూడా పంపుతున్నాయనీ ఆయన అన్నారు.

OVERSEER COURSE

మౌఖికంగాను, పోస్టల్ ద్వారాను ఫుల్ టైం; పార్టు టైం; తరగతులు ఏర్పాటు చేయబడినవి. ఎస్. ఎస్. ఎల్. సి. (ప్యాసయినా, తప్పినా) చేర్చుకొనబడతారు

తరగతులు 9-6-58 తేదీ ప్రారంభం

ఓవర్సీరుగా అర్హత సంపాదించి నెలకు 100/- లు ఆర్జించండి.

అడ్మిషనులు జరుగుతున్నవి. అడ్మిషనులు ముగించేలోగా వెంటనే చేరండి

For Particulars apply with three 8 Naya Paise Stamps in English to:

T. N. RAJENDRAN, B.E., M.I.S.E., M.I.C.E. (U.S.A.) G.I.E. (Ind.), M.C., PRINCIPAL.

RAJENDRA TECHNICAL COLLEGE.

ఎంక్వయిరీ ఆఫీస్: పురుషోత్తం బిల్డింగ్స్, 193, మౌంట్‌రోడ్, మద్రాస్ - 2

కాలేజి స్థలము: 82, రాయపేట హైరోడ్, (లజ్ దగ్గర) మద్రాస్ - 4

విళంబినామ సంవత్సర
కాంగ్రెసూన జ్యేష్ఠమాసం
శుక్ల దశమి ఉ॥ 5-53
రేవతి ఉ॥ 11-36

విశాలాంధ్ర

గురువారం 12-6-58
శకమాన జ్యేష్ఠం 22-1880

బిర్మా పరిస్థితి

యు-నూ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఓడిపోయింది. కాని 246 మంది హాజరైన పార్లమెంటులో యు-నూకు అనుకూలంగావున్న మెజారిటీ 8 మంది మాత్రమే. బర్మా ప్రభుత్వం అస్థిమిత పరిస్థితుల్లో పడ్డట్లు యీ ఫలితం వెల్లడించుతోంది.

కమ్యూనిస్టులకు సన్నిహితంగా వుండే జాతీయైక్య సంఘటనతో యు-నూ ప్రభుత్వం చేతులు కలపడం బర్మా తటస్థ విధానాన్ని భంగపరుస్తుందని ప్రతిపక్షం ప్రధానంగా వాదించింది. బర్మా ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న శాంతి విధానాన్ని దెబ్బతీయడమే ప్రతిపక్షంయొక్క లక్ష్యంగా వున్నట్లు దీనినిబట్టి స్పష్టం.

తానున్నంతకాలం కమ్యూనిస్టుల్ని అధికారంలోకి రానివ్వననీ, ఎన్నికల్లో ప్రజలే కమ్యూనిస్టుల్ని ఎన్నుకుంటే ఎవరూ అభ్యంతర పెట్టరాదనీ యు-నూ వాదం శాంతి విధానానికీ, బర్మా జాతీయ వున్నతికీ నిరోధకంగా కట్టుకున్నట్లు ప్రకటించిన యు-నూ ప్రభుత్వం నిలదొక్కుకోవాలంటే కమ్యూనిస్టు అనుకూల సంస్థ అయిన జాతీయైక్య సంఘటనకు చెందిన 44 మంది పార్లమెంటు సభ్యుల మీద ఆధారపడవలసివచ్చింది. అయినా కమ్యూనిస్టు వ్యతిరేక వాదంతోనే యు-నూ తనను సమర్థించుకో జూడటం హాస్యాస్పదమేగాదు; ప్రమాదకరం గూడాను.

వీరోచిత ప్రజా పోరాటాల ద్వారా రూపొందించుకున్న ఫ్రెంచిరాజ్యాంగాన్ని పాతిపెట్టి ఫ్రాన్సును డిగాలీ చేతబెట్టటానికి తాము ప్రతికూలురం అని చెబుతూనే ఫ్రెంచి సోషలిస్టు పార్టీ నాయకత్వం కమ్యూనిస్టు వ్యతిరేకతతో డిగాలీ ముందు పాదాక్రాంతమైంది. ఫ్రెంచి రిపబ్లిక్ సంరక్షణార్థం 150 మంది కమ్యూనిస్టు శాసన సభ్యులసహాయంతో అధికారాధ్యక్షుడు మంది కమ్యూనిస్టు శాసన సభ్యులసహాయంతో అధికారాధ్యక్షుడు డిగాలీకి అనుకూలంగా ఓటు యిచ్చిన ఫ్రెంచి సోషలిస్టు పార్టీ నాయకత్వం కమ్యూనిస్టు వ్యతిరేకతతో డిగాలీ ముందు పాదాక్రాంతమైంది. ఫ్రెంచి రిపబ్లిక్ సంరక్షణార్థం 150

తప్పిపోయినది

పేరుల శ్యామసుందర్ అనే పేరుగల నాచెల్లెలు 9 వ తేదీన సంగారెడ్డిలో తప్పిపోయినది. వయస్సు 6 సం॥ రాబోవు రాయ, పోలుముఖం. బక్కచిక్కిన. విలువైన విశాలాంధ్ర గ్రామీణ పైలమ్మాయి జాడ తెలిసిన దేశ అప్పజెప్పిన పరిగిన బహుమతి యివ్వగలను.

పేరుల వెంకట్రావు.

కనబడుటలేదు

ఈ ఫొటో నాకుమారుడైన తుమ్మల వీరభద్రరావుది. 9 వ తరగతి చదువుచూ తప్పినాడని చెలుసుకొని 2-6-58 న యింటికెళ్ళి ఎక్కడికో వెళ్ళిపోయాడు మోచేయిపైన ఎర్రటిపొడ. ఈ గుర్తులవారి పైకుర్రవాని జాడ తెలుపు ప్రార్థన.

తుమ్మల రాఘవయ్య,
బలిజేపల్లి, తెనాలి తాలూకా

పామర్రు పంచాయితీ, కృష్ణాజిల్లా

టెండరు నోటీసు

పామర్రు పంచాయితీలో 'యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు ది 20-6-1958 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు పామర్రు పంచాయితీ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి యీ దిగువ సంతకము చేసిన వారిచే టెండర్లు కోరబడుచున్నవి.

చేరిన టెండర్లన్నియు ఆ దినమే సాయంత్రం 3½ గంటలకు విప్పబడును. ఇతరవివరములు యీ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

1. నూతన్యపీధి మెటలు చేయుట: ఎస్టిమేటు మొత్తము రు. 3,850. టెండరుతోపాటు చెల్లించవలసిన ఎర్నెస్టు డిపాజిటు రు. 195.

2. చల్లావారివీధి మెటలుచేయుట: ఎస్టిమేటు మొత్తము రు. 3,300 టెండరుతోపాటు చెల్లించవలసిన ఎర్నెస్టు డిపాజిటు 165.

(సం) టి. ఆంజనేయులు
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
గ్రామ పంచాయితీ ఆఫీసు
పామర్రు ది 10-6-1958

అంధ్ర వెటరినరీ కాలేజి, తిరుపతి
మద్రాస్

బి. వి. యస్‌సి. డిగ్రీ కోర్సు

తిరుపతి వెటరినరీ కాలేజీలో బి. వి. యస్‌సి. డిగ్రీ కోర్సు కు ప్రవేశము పొందుటకై ఆంధ్ర అభ్యర్థులనుండి నిర్ణయించిన ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రవేశపు దరఖాస్తులు ప్రిన్సిపాల్, ఆంధ్ర వెటరినరీ కాలేజి, తిరుపతి, చిత్తూరు జిల్లా వారికి 25-6-58 తేదీ సాయంత్రము 5 గంటలలోగా చేరునట్లు పంపవలయును. రు 0.75 నయాపైసలు మనియార్డరుద్వారా గాని లేక కొఖంగా గాని కాలేజి ఆఫీసు పనివేళలలో చెల్లించి దరఖాస్తు ఫారము ప్రాస్పెక్టస్ గల పెట్టు ప్రిన్సిపాల్ ఆంధ్ర వెటరినరీ కాలేజి తిరుపతి, చిత్తూరు జిల్లావారి నుండి పొందవచ్చును. చెక్కులు గాని, పోస్టలు ఆర్డరు గాని, స్టాంపులు గాని అంగీకరించబడవు.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర వెటర్నరీ కాలేజి, తిరుపతి.

అంధ్ర వెటరినరీ కాలేజి తిరుపతి
అంధ్ర ప్రదేశ్

వెటరినరీ సైన్సులో ప్రీ ప్రొఫెషనల్ కోర్సు

వెటరినరీ సైన్సులో ప్రీప్రొఫెషనల్ కోర్సుకు ప్రవేశము పొందుటకై ఆంధ్ర అభ్యర్థులనుండి నిర్ణయించిన ఫారములలో దరఖాస్తులు 25-6-58 సాయంకాలము 5 గంటల లోపల ఆంధ్ర వెటరినరీ కాలేజి ప్రిన్సిపాలు గారికి చేరునట్లు పంపవలయును. ఈ ప్రీప్రొఫెషనల్ కోర్సు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయమునకు అనుబంధముగా నున్న ఒక కళాశాలలో నిర్వహించబడును. దరఖాస్తు ఫారములు వివరములు 75 నయాపైసలు మనియార్డరు ద్వారా గాని, నగదుగా గాని కాలేజి ఆఫీసు పనిచేయు కాలములో చెల్లించి ఆంధ్ర వెటరినరీ కాలేజి ప్రిన్సిపాలుగారినుండి పొందవచ్చును.

చెక్కులు గాని, పోస్టలు ఆర్డరు గాని, స్టాంపులు గాని అంగీకరించబడవు.

ప్రిన్సిపాలు,
ఆంధ్ర వెటరినరీ కాలేజి, తిరుపతి.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

ప్రీ-యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

తిరుపతి, జూన్ 9

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన ఈ సంవత్సరం మార్చి - ఏప్రిల్ మాసాలలో జరిగిన ప్రీ-యూనివర్సిటీ పరీక్షలలో దిగువ నెంబర్లుగల విద్యార్థులు కృతార్థులయ్యారు.

నూటికి సగటున 60 మార్కులకు తగ్గకుండా సంపాదించిన విద్యార్థులను "ఎ" గ్రేడులోను, 50 మార్కులకు తగ్గకుండా సంపాదించిన వారిని "బి" గ్రేడులోను, అంతకు తక్కువ మార్కులను వచ్చి ప్యాసయిన వారిని "సి" గ్రేడులోను ఉత్తీర్ణులైనట్లు ప్రకటించాము. ఈ వారాంతంలోగా విద్యార్థుల గ్రేడు సర్టిఫికెట్లను ఆయా కళాశాలల ప్రధానాధ్యాపకులకు పంపుతాము.

ప్రీ - యూనివర్సిటీ పరీక్ష

"ఎ" గ్రేడు :

10 32 40 86 388 596 625 626 631 638 703 705 710 719 966 975 995 1131 1142 1162 1183 1187 1346 1386 1506 1606 1792 1808 1823 1838 1858 1864 1928 1930 1979 1981 1983 టు 1985 2351 2358 2382 2388 2401 2403 2418 2428 2432 2454 2459 2462 2465 2466 2587 2661 2671 2771 2851.

"బి" గ్రేడు :

2 టు 4 7 11 17 22 23 30 81 52 61 63 72 74 75 80 టు 84 93 101 104 112 116 128 137 147 152 153 158 220 221 229 259 274 290 300 303 308 333 341 346 384 407 430 440 554 563 566 586 588 589 611 613 614 616 627 632 634 637 643 666 669 674 694 701 709 725 738 761 782 784 786 816 837 878 903 938 949 965 971 973 976 987 991 1002 05 13 65 68 74 92 1132 33 40 44 51 53 58 59 70 76 80 91 98 1204 14 21 27 34 40 41 45 55 79 83 1324 33 35 47 49 71 88 93 99 1403 22 1451 43 48 58 66 72 98 1607 11 16 24 40 44 51 52 54 96 1710 38 83 1803 4 9 12 47 50 54 57 61 72 77 85 95 1908 9 11 15 21 24 27 38 41 52 టు 54 56 58 60 64 67 86 2013 18 39 47 83 85 2104 18 41 43 60 70 74 2227 28 78 87 2303 48 49 54 55 60 73 75 83 టు 85 92 99 2402 17 23 27 31 34 36 40 41 46 49 51 56 60 63 64 2546 49 74 76 78 83 85 2611 23 40 55 67 69 90 2715 23 48 68 69 72 75 76 82 84 85 89 97 99 2802 4 9 13 17 35 48 53.

"సి" గ్రేడు

6 9 12 28 29 34 36 37 41 46 47 55 56 60 70 73 77 78 96 102 109 టు 111 123 131 132 134 136 140 160 161 164 167 168 177 187 198 200 211 223 224 226 230 232 239 240 243 244 247 249 256 263 265 268 275 276 281 293 306 314 315 318 319 323 325 339 342 345 351 355 363 370 375 379 382 385 386 389 391 392 394 396 402 403 405 409 414 417 421 422 431 441 444 445 451 టు 454 457 458 463 466 టు 468 471 473 475 480 489 490 502 504 507 509 522 525 527 543 568 587 593 600 602 609 617 622 629 633 636 641 655 680 687 696 699 707 708 716 724 734 736 741 747 749 755 762 766 768 769 772 775 783 790 792 టు 794 811 814 817 836 838 844 849 852 854 858 870 889 897 914 918 924 942 950 958 963 969 981 988 989 993 994 1000 1003 1010 1019 1022 1027 1032 1054 1064 1071 1073 1079 1087 1093 1096 1098 1109 1117 1122 1128 1147 1149 1156 1168 1173 1193 1195 1196 1206 1209 1228 టు 1225 1232 1236 1238 1247 1252 56 62 64 70 1301 8 11 16 26 28 31 39 40 50 54 58 59 63 టు 69 72 79 80 85 94 98 1400 1 5 6 8 31 53 57 74 79 82 91 1504 11 14 టు 16 35 39 40 46 47 51 టు 53 55 61 78 80 85 90 92 1601 టు 3 29 32 62 69 92 1706 17 31 39 46 48 53 63 88 95 1812 07 11 27 29 13టు33 49 62 80 86 87 93 1920 07 29 46 48 61 93 2011 17 29 43 46 55 64 67 టు 69 73 74 88 90 92 93 2100 6 9 12 21 22 24 టు 27 34 35 38 టు 40 42 46 50 52 55 56 58 68 71 72 75 85 86 90 95 2201 05 07 14 21 23 25 26 38 40 47 53 59 63 66 71 72 89 94 95 2306 టు 09 14 15 25 28 32 40 టు 42 46 50 53 63 66 68 79 90 2410 19 26 33 39 44 53 57 73 2502 28 29 47 67 70 77 79 86 97 2600 04 10 15 17 27 29 33టు 35 39 41 45 49 57 60 62 72 78 86 88 91 2706 08 10 12 16 26 34 47 52 టు 54 64 73 79 83 88 2800 01 12 16 18 21 25 39 42 టు 44 46 52 56 58

1 వ పార్టు (ఎ) ఇంగ్లీషులో ఉత్తీర్ణులు

5 8 13 14 20 21 26 27 33 35 38 42 49 51 53 54 57 నుండి 59 62 64 65 68 69 76 79 85 92 100 105 టు 108 113 121 124 138 139 141 143 155 156 162 169 170 179 181 184 185 189 191 టు 193 195 197 201 202 210 212 217 231 234 236 237 241 246 251 254 260 264 266 267 270 285 టు 289 291 292 297 302 309 టు 311 321 322 324 326 330 334 335 347 318 350 352 357 358 361 362 369 371 టు 373 378 380 383 387 390 391 395 397 400 411 420 423 427 432 437 టు 439 446 447 449 459 461 462 464 469 470 472 477 481 483 488 494 511 518 521 523 544 546 553 557 560 564 571 టు 573 575 576 580 583 టు 585 597 599 601 605 607 618 635 639 640 648 651 652 657 662 663 665 673 681 691 700 711 713 720 723 725 729 730 733 764 765 773 776 778 టు 781 785 787 793 799 టు 801 803 804 810 813 815 820 831 832 833 853 865 869 884 888 896 898 900 909 911 920 921 923 928 930 935 937 941 943 951 953 956 963 964 970 972 974 978 979 982 టు 984 993 1016 టు 18 21 23 28 29 31 36 టు 38 42 49 52 56 59 75 83 86 1101 08 25 38 41 71 74 81 83 84 86 88 1212 20 29 39 59 67 68 84 87 91 95 1310 04 05 14 19 టు 21 23 27 30 34 37 41 44 55 టు 57 60 61 73 77 78 81 83 87 1414 25 45 67 72 78 80 85 86 89 93 టు 95 97 98 1502 03 09 10 12 13 33 42 44 45 54 56 65 67 75 77 83 86 89 91 93 94 97 1600 04 12 13 15 11 19 22 25 26 28 35 39 48 57 58 60 77 88 89 91 1700 04 08 20 24 37 40 45 49 50 55 టు 58 62 69 73 81 82 89 టు 91 1800 01 05 06 10 13 16 19 25 36 45 52 59 60 66 69 71 73 74 79 88 1902 10 14 31 59 70 72 74 75 78 80 82 94 2000 టు 02 09 10 27 28 42 49 53 59 టు 61 76 78 89 94 2103 20 23 29 33 36 48 టు 49 51 54 61 62 65 టు 67 69 77 టు 79 2202 34 టు 37 50 51 54 55 57 58 60టు62 64 65 67 69 75 81 85 86 88 97 98 2319 34 38 45 56 59 64 71 74 77 89 91 93 2406 టు 9 11 టు 13 16 22 29 30 35 37 42 43 45 47 48 50 52 55 58 61 67 76 84 92 95 97 98 2500 33 39 56 టు 60 63 65 68 72 73 75 81 82 84 89 93 98 99 2601 2 5 టు 7 9 12 14 20 టు 22 25 31 32 86 టు 38 43 44 46 47 50 52 53 59 68 87 89 92 94 టు 98 2704 5 9 11 18 21 24 25 28 టు 30 33 35 37 39 41 44 టు 46 49 టు 51 58 టు 60 62 63 77 85 87 94 96 2806 7 26 29 31 38 41 45 49 50 55.

1 వ పార్టు (బి) రెండవ భాషలో ఉత్తీర్ణులు :

8 15 16 24 26 27 35 38 43టు 45 59 62 64 71 76 85 87 91 95 99 103 107 108 124 127 130 141 టు 145 149 151 155 166 169 173 టు 176 178 179 185 186 191 208 204 210 212 టు 217 222 233 234 242 248 250 253 254 257 260 264 276 267 272 280 284 295 302 307 310 టు 313 316 317 320 324 330 334 340 344 348 353 354 364 368 372 3 6 380 387 395 397 408 413 4 9 451 472 474 476 487 496 498 501 508 511 515 517 519 526 535 టు537 540 551 552 560 562 569 572 టు 574 577 580 581 585 591 594 597 598 601 635 టు 608 615 628 639 644 645 648 650 652 653 656 658 టు 660 662 663 665 670 టు 673 675 676 678 681 688 టు 690 693 695 698 706 711 717 718 720 టు 722 725 727 728 731 టు 733 739 743 744 750 టు 752 756 టు 758 770 773 779 780 787 783 791 795 టు 797 799 800 804 807 808 812 813 815 818 820 టు 824 826 831 832 834 835 841 845 847 848 850 856 857 859 862 863 865 867 875 877 880 892 884 888 891 టు 893 898 899 901 902 907 టు 909 912 915 923 928 946 టు 948 953 957 952 964 967 974 982 983 985 986 998 1004 8 16 17 20 23 28 35 37 40 46 టు 48 51 52 57 58 62 77 78 80 టు 84 86 89 టు 91 95 99 1100 8 11 18 18 26 29 35 38 43 45 46 48 50 52 55 57 60 61 64 66 71 74 75 78 83 90 94 99 టు 1202 7 11 20 22 29 30 37 39 42 44 46 50 53 57 టు 61 63 65టు67 69 71 73 74 76 టు 78 81 85 87 95 96 1300 5 7 12 23 25 27 30 36 41 42 44 45 52 62 70 78 82 84 87 92 95 1402 4 7 10 12 27 29 38 40 47 62 66 67 71 85 93 1500 1 3 9 10 19 30 42 54 63 64 69 71 73 77 79 82 87 88 93 96 1612 18 15 22 23 25 26 35 36 39 43 45 47 టు 49 53 55 63 67 68 72 88 90 91 98 1700 03 04 07 టు 09 18 టు 21 23 24 26 30 32 33 37 58 66 74 81 82 84 89 91 93 94 96 1801 05 06 13 15 16 19 20 22 24 టు 27 36 37 44 టు 46 52 55 56 98 99 1904 14 17 19 28 31 36 39 40 43 45 62 65 68 73 77 78 88 99 టు 2011 08 టు 10 14 15 20 22 24 27 30 టు 34 38 41 42 44 45 50 58 65 71 72 81 89 91 95 97 టు 99 2108 13 టు 17 19 20 23 29 31 33 36 37 45 48 49 57 59 62 65 టు 67 69 76 79 81 టు 84 87 88 91 93 94 97 2200 02టు4 10 13 15 టు 18 20 22 24 29 టు 34 37 39 41 42 44 టు 46 48 49 51 54 55 57 58 60 64 65 69 71 74 76 77 79 81 టు 86 90 91 96 98 99 2304 10 టు 13 16 టు 18 20 టు 24 26 27 33 34 38 44 47 61 65 72 80 81 91 98 2404 08 16 20 38 45 47 50 52 68 70 80 82 87 99 2503 05 08 13 14 16 17 19 23 25 టు 27 30 36 38 39 45 65 82 88 89 91 2618 19 20 24 36 42 63 64 66 74 టు 78 80 81 85 87 89 93 95 96 2700 01 07 11 58 59 65 టు 67 70 74 80 81 86 90 91 95 2803 07 08 10 11 19 20 23 28 టు 30 32 40 41 45 47 54 55 57.

2 వ పార్టు (ఎ), (బి) హ్యూమన్ ఎఫీక్ మెంట్ మరియు ఐచ్ఛిక విషయాలలో ఉత్తీర్ణులు

5 14 15 18 20 21 25 33 42 44 45 48 టు 51 53 54 57 58 67 68 79 87 91 93 94 95 99 100 118 121 130 138 139 149 159 162 173 176 181 193 195 197 201 205 216 218 235 236 241 245 246 558 262 270 277 278 280 384 టు 386 288 298 299 309 317 320 327 352 357 362 365 368 369 271 373 378 383 390 400 406 410 419 420 433 429 437 టు 439 446 447 449 469 470 483 484 496 498 501 503 508 515 516 518 టు 520 524 535 537 540 545 546 548 553 562 604 618 623 635 644 649 651 657 660 667 700 713 723 727 730 735 739 842 744 751 758 760 770 781 785 796 807 818 833 840 848 850 853 851 862 892 893 896 900 911 917 941 948 951 972 986 997 1001 07 09 31 38 50 51 53 56 62 63 66 72 75 78 80 టు 82 84 90 95 1110 11 23 26 29 35 48 50 55 64 81 86 94 1205 07 12 37 44 48 53 54 65 68 69 1804 12 20 22 34 37 42 52 55 56 60 74 77 82 83 92 1404 17 20 27 40 42 44 టు 47 50 59 64 78 94 97 1501 31 38 62 69 71 75 83 84 91 96 1628 31 45 55 58 60 74 1703 16 21 33 40 56 62 1826 34 37 43 59 60 66 71 73 74 75 79 92 1902 3 13 18 28 32 36 40 45 49 62 63 68 70 71 72 73 75 80 82 89 92 2302 4 15 16 20 22 23 24 28 30 34 38 41 44 49 50 53 57 58 59 63 76 78 82 94 95 99 2102 3 5 8 17 31 47 54 76 77 78 81 83 88 94 2215 29 35 36 71 83 99 2311 16 20 23 27 35 45 47 61 71 74 77 80 89 93 95 96 98 2400 6 9 11 12 14 20 30 55 58 61 68 77 80 81 84 90 92 93 97 2500 1 3 13 14 19 26 30 36 41 43 54 55 59 59 64 66 69 72 73 75 91 93 96 2601 5 6 9 14 16 21 25 31 32 38 44 46 47 52 టు 54 59 63 టు 66 70 74 75 77 81 93 97 98 2702 4 13 24 25 28 29 35 37 39 41 44 49 51 55 57 60 62 63 65 70 77 78 90 91 93 టు 96 98 2803 5 6 8 15 22 టు 24 26 27 32 టు 34 36 49 54

దిగువ నెంబర్లుగల విద్యార్థుల పరీక్షాఫలితాలను నిలిపివేయబడినవి.

842 1085 1280 1829 1476 1505 1532 1570 2717 2720.

దిగువ నెంబర్లుగల విద్యార్థులపరీక్షా ఫలితాలను వారు పంపవలసిన సర్టిఫికెట్లు అందివలెనువాత ప్రకటిస్తారు:

97 530 767 827 871 881 906 1120 21 23 30 65 97 1217 18 43 49 72 1418 26 1533 1760.

గృహనిర్వహణ శాస్త్ర డిప్లొమాపరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 10

ప్రభుత్వ సాంకేతికవిద్యా, శిక్షణ మండలి ఆధ్వర్యాన ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో ఇక్కడ నిర్వహించిన గృహ నిర్వహణశాస్త్ర (డొమెస్టిక్ సైన్స్) ఉపాధ్యాయ శిక్షణ డిప్లొమా పరీక్షలలో దిగువ నెంబర్లు గల అభ్యర్థులు కృతార్థులయ్యారు.

ద్వితీయశ్రేణి : 1 2 6 10 11 12 17 21 22.

4 9 14 15 18 నెంబర్లుగల అభ్యర్థులు ఇంగ్లీషులో మాత్రం తప్పారు. వీరు ఈ ఒక్క విషయంలో సంతృప్తికరమైన పరీక్షకు హాజరౌతారు.

మున్సిపల్ శానిటరీ మేస్త్రీల సమావేశం

సామర్లకోట, జూన్ 9

ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ శానిటరీ మేస్త్రీల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కర్రి అప్పారావుగారు సామర్లకోట విచ్చేసిన సందర్భంలో నిన్న జిల్లాలోని పెద్దాపురం, సామర్లకోట మునిసిపల్ శానిటరీ మేస్త్రీల సంయుక్త సమావేశం జరిగింది. శ్రీ సిరికొండ లక్ష్మయ్యగారు అధ్యక్షత వహించారు. రాష్ట్రసంఘ చతుర్థ మహాసభను జయప్రదం చేయాలని శ్రీ అప్పారావుగారు విజ్ఞప్తి చేశారు.

తరువాత పెద్దాపురంనుండి శ్రీ సిరికొండ లక్ష్మయ్య, శ్రీ రాజారావు గార్లను, సామర్లకోటనుండి శ్రీ వాడపల్లి రాములు, శ్రీ కంటిపోయిల కన్నయ్యగార్లను రాష్ట్ర మహాసభకు ప్రతినిధులుగా ఎన్నుకొన్నారు.

ప్రజారోగ్య కార్యక్రమాలదృష్ట్యా శానిటరీ మేస్త్రీలకు స్వల్పకాలశిక్షణ ఇవ్వాలని, "సైట్ డ్యూటీ" పేరుతో సామర్లకోట మునిసిపల్ కమిషనర్ శానిటరీ మేస్త్రీలతో చేయిస్తున్న వెట్టిచాకిరిని తీవ్రంగా నిరసిస్తూ తీర్మానించారు.

మధురలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు

మధుర, జూన్ 10

మధురజిల్లా ప్రాథమికమాధ్యమిక పాఠశాలా విద్యార్థులందరికీ ఈ ఏడాది మంచి మధ్యాహ్న భోజనం పెడతారు.

కృష్ణాజిల్లా బోర్డు హైస్కూళ్లలో ప్రవేశ పరీక్షా నిబంధనలు

నిడుమోలు, జూన్ 10

హైదరాబాదుగా చదివి కృష్ణాజిల్లా బోర్డు హైస్కూళ్ళలో 1 వ ఫారములో చేరగోరే విద్యార్థులు జూన్ 26 వ తేదీ 10-30 గంటలకు ప్రాంతీయ భాషలలోను 2-30 గంటలకు లెక్కలలోను పరీక్షింపబడతారు. 27 వ తేదీ 10-30 గంటలకు సామాన్య విజ్ఞానంలో పరీక్ష జరుగుతుంది.

క్రిందటి సంవత్సరం నిబంధన ఈ సంవత్సరానికి కూడ పాటింపబడుతుంది.

ఒకటవ ఫారములో చేరగోరే విద్యార్థి వయస్సు 1958 ఆగస్టు 15 వ తేదీకి 10 సంవత్సరాలు పూర్తి అయి వుండాలి. విద్యార్థి తల్లిదండ్రులుగాని వారు లేనియెడల గార్డియన్‌గాని 10 సంవత్సరాలు పూర్తియైనట్లు ధృవపత్రాన్ని జతపర్చాలి. ఈ నియమం ఎలిమెంటరీ స్కూలునుండి రిజిస్టర్డ్ సర్టిఫికెట్ తెచ్చేవిద్యార్థికి వర్తించదు. అట్టి విద్యార్థి కనీసం మూడు సంవత్సరాలు ఎలిమెంటరీ స్కూలులో చేసినట్లు తరగతులలో చదివివుండాలి. ఆ విద్యార్థి వయస్సు రిజిస్టర్డ్ సర్టిఫికెట్టు ప్రకారం సరియైనదిగా నిర్ణయింపబడుతుంది.

ఉన్నత పాఠశాలలో ప్రవేశం కోరే ప్రతి విద్యార్థినుండి ప్రవేశ రుసుం రు 1-25 నయాపైసలు వసూలు చేయబడుతుంది. ఈ రుసుము పరీక్షార్థులలోను తిరిగి ఇవ్వబడదు.

హయ్యరు ఎలిమెంటరీ పాఠశాలలో 6 వ తరగతి కంటే ఉత్తీర్ణులైన గాని లేక 7 వ తరగతి తప్పిన విద్యార్థి గాని 2 వ ఫారానికి పరీక్షించి, తగివుంటే చేర్చుకోగలరు. అదేవిధంగా 7 వ తరగతి యందు ఉత్తీర్ణులైన విద్యార్థి గాని లేక 8 వ తరగతి తప్పిన విద్యార్థి గాని పరీక్షించబడి తగివుంటే 8 వ ఫారంలో చేర్చుకోనబడుతారు.

ఏ విద్యార్థికి హిందీలో తగిన జ్ఞానం సంపాదించలేదని మాత్రం ప్రవేశం నిరాకరింపబడదు.

ప్రవేశ పరీక్షలలో ప్రాంతీయ భాష, లెక్కలయందు 35% సామాన్య విజ్ఞానంలో 30% మార్కులు 1 వ ఫారంలో చేరగోరే విద్యార్థులకు, ఇవి గాక II, III ఫారాలలో చేరగోరే విద్యార్థులకు ఇంగ్లీషులో 35% మార్కులు రావాలి అట్టివారు మాత్రమే పై ఫారాలలో ప్రవేశార్హులు.

విజయవాడ స్కూళ్లలో సీట్లకోసం ప్రదక్షిణాలు

విజయవాడ, జూన్ 10

విజయవాడలో వున్న అయిదు బాలుర హైస్కూళ్లు రేపు 16 నుంచి తెరుస్తారు. అరవతరగతిలో చేరబోయే పిల్లలు, వారి తండ్రులూ, సంరక్షకులూ ఈ స్కూళ్లచుట్టూ సీట్లకోసం ప్రదక్షిణలు ప్రారంభించారు. ప్రభుత్వంవారు పెట్టిన కొత్త నిబంధనవల్ల అరవతరగతిలో ప్రవేశం దొరకడం ఎం. వి. డి ఎస్‌లో ప్రవేశం దొరికినంతలాగా కష్టమయింది.

ప్రస్తానికంగా వున్న అయిదు హైస్కూళ్ళ ప్రధానోపాధ్యాయులూ, జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి సీతారామమ్మ కలసి కామన్ ఎక్జామినేషన్ బోర్డుగా ఏర్పాటయినారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అండ్ విస్వం శెట్టి వెంకటరత్నం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. ఉమామహేశ్వరరావుగారు తాత్కాలిక కార్యదర్శిగా వున్నారు.

విద్యార్థులు ఏ హైస్కూలులోనైనా సరే అప్లికేషన్ ఫారం తీసుకుని (లేక స్వయంగా వ్రాసి) ఒక రూపాయి ఇరవై అయిదు నయాపైసలు కడితే హాల్ టిక్కట్లు ఇస్తారు.

వీరు రేపు 19, 20, 21 తేదీలలో ఆయా స్కూళ్ళలో ఉదయం 8 నుంచి 10 గంటలవరకూ జరిగే తెలుగు, గణితం, లోకజ్ఞానం పరీక్షలకు హాజరు కావాలి. ఇందులో పరీక్ష అయిన వారికి సర్టిఫికేటు ఇస్తారు. ఆవిద్యార్థి తరువు క్రమంలో మూడు హైస్కూళ్లు ఎన్నుకొని ఎందులోనో ఒకదానిలో సీటు సంపాదించుకోవాలి.

ఇకమిగిలిన రెండు బాలికల హైస్కూళ్లు వేరే పరీక్షలు జరుపుతున్నాయి. కావాలంటే బాలికలు పై అయిదు హైస్కూళ్ళలోకూడా చేరవచ్చును.

నెల్లూరుజిల్లా రైతు మహాసభ సన్నాహాలు

కాయితేటు, జూన్ 8

నెల్లూరుజిల్లా రైతు మహాసభకు యుక్తంగా సన్నాహాలు చేస్తున్నారు. ఆహ్వానసంఘంవారు దళాలుగా బయలుదేరి విశాలాంధ్ర పోగుచేస్తున్నారు.

కావలిలో 6 తూముల ధాన్యం, రూ. 10/- లు డబ్బు వాగ్దానం చేశారు. ఎర్రబాలెంలో 2 పీరెల మిరపకాయలు వాగ్దానం చేశారు. మర్రివారిపాలెంలో రు 56 లు, యిస్కపాలెంలో రు 48 లు వాగ్దానాలు వచ్చాయి. పుత్తూరపాలెంలోని పుత్తూర్లంతా కలిసి, మహాసభ జరిగిన రెండురోజులపాటు పట్టినవరకు తుండాలు, ముంతలు సప్లయి చేస్తామని, వంటపనలన్నీ చేస్తామని వాగ్దానం చేశారు. అలాగే కుక్కావారిపాలెంలోని వడియూరాజులు మహాసభకు కావలసినవంటిళ్ళు, పాలు వేయడానికి శ్రమదానం చేస్తామని చెప్పారు.

ఆహ్వానసంఘంవారు 400 మంది ప్రతినిధులకు సరిపడా ఏర్పాట్లు చేస్తున్నారు. పందిళ్ళు పాకలు ప్రత్యేకంగా నిర్మిస్తున్నారు. ప్రతినిధులకు భోజన వసతి సదుపాయాలన్నీ చూస్తున్నారు. దీనితోపాటు మహాసభలు జరిగే రెండురోజులు బుర్రకథలు, డ్రామాలు ఏర్పాటు చేస్తున్నారు.

కలెవరంలో అగ్ని ప్రమాదం

150 ఇళ్ళు దగ్ధం

తెనాలి, జూన్ 10

నిన్న సాయంత్రం తెనాలి తాలూకా కలవరం గ్రామంలో అగ్ని ప్రమాదంవల్ల దాదాపు 150 ఇండ్లు కాలిపోయాయి. వీటిలో 4, 5 పెంకుటిళ్ళు, మిగిలినవన్నీ పూరిళ్లు ఇంట్లోని దుప్పు తెమ్మలోపోయిన సందర్భంలో ఒక స్త్రీ కరీరం కాలిపోయింది. పెద్దవాళ్ళు ఊరికి వెళ్ళగా, ఇంట్లోవున్న చిన్న పిల్ల వంటచేస్తున్న సందర్భంలో ఈ విపత్తు అంటుకొన్నదని అనుకుంటున్నారు.

మోగులూరు అగ్ని బాధితులకు సాయం

కంచర్లపల్లి, జూన్ 7

నందిగామతాలూకా మోగులూరు అగ్ని బాధితులకు చుట్టుపట్లగ్రామాల ప్రజలు ధాన్యం వస్త్రాలు వసూలు చేసి ఇస్తున్నారు.

కంచర్లపల్లి గ్రామస్థులు 31 బస్తాల జొన్నలు, 10 బస్తాల బియ్యం, 8 బస్తాల కందులు వసూలుచేసి పంపిస్తున్నారు.

పందిళ్ళు వేసుకొని కాపాడుకోవటానికి కాటాలు, వాసాలు వస్త్రాలు కావాలన్నా అగ్ని బాధితులు కోరుతున్నారు.

ఓవర్‌సీర్‌కోర్సు

యస్. యస్. యల్. సి. విద్యార్థులు (ప్యాసయినా లేక కొద్ది మార్కుల తేడాతో తప్పినా) యీ కోర్సు రెగ్యులర్‌గాను, పోస్టల్‌గాను కూడ చదువవచ్చును. కాంపోజిట్ లెక్కలు అవసరములేదు. 1959 ఏప్రియల్‌లో జరుగు ఆంధ్ర, మద్రాస్ ప్రభుత్వాల సివిల్ ఇంజనీరింగ్ పరీక్షలకు తర్ఫీదు యివ్వబడును. గవర్నమెంట్ ఉద్యోగము గ్యారంటీ; పోస్టల్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ ట్రెయినింగ్ అవకాశము కలదు. హాస్టలు కలదు. ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములకు రు. 1/- M. O. ద్వారా "ప్రిన్సిపాల్, మద్రాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, 97 స్వామి నాయుడు వీధి, చింతాద్రిపేట, మద్రాస్ - 2"కు పంపవలెను. యం. ఓ. కూపన్‌లో మీ పేరు, చిరునామా విడివిడిగా స్పష్టముగా వ్రాయవలెను.

సి. జి. బిందు మాధవరావు, బి. యస్. సి.,
బి. ఇ., ఎ. యం. ఐ. ఇ., (ఇండియా), ప్రిన్సిపాల్.

కాలేజి 23-6-58 న ప్రారంభము

శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కాలేజి,
నరసరావుపేట

ఈ కాలేజి 26-6-58 న తిరిగి తెరువబడును. 15-6-58 నుండి ప్రవేశమునకు దరఖాస్తులు తీసుకోబడును. ఈ క్రింది కోర్సులు కాలేజీలో బోధించబడును.

ప్రీ యూనివర్సిటీ : లాజిక్, అగ్రికల్చర్ మరియు డొమెస్టిక్ సైన్సు మినహా అన్ని గ్రూపులు - పార్ట్ I. బి. క్రింద హిందీ, తెలుగు భాషలు.

3 సంవ॥ డిగ్రీ కోర్సులు : పార్ట్ I. ఎ. ఇంగ్లీషు, బి. తెలుగు / హిందీ
సి. జనరల్ ఎడ్యుకేషన్.
బి. యస్‌సి; పార్టు II (i) లెక్కలు, ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ.
(ii) జూయాలజీ, బాటనీ లో కెమిస్ట్రీ.
బి. ఎ, పార్టు II (i) హిస్టరీ, పొలిటిక్స్ మరియు ఎకనమిక్స్.
(ii) హిస్టరీ, పొలిటిక్స్ మరియు తెలుగు.
(iii) లెక్కలు, ఎకనమిక్స్ మరియు పొలిటిక్స్.
బి. కామ్, పార్టు I బి. హిందీ

ఆప్షనల్ సబ్జెక్టు — స్టాటిస్టిక్స్

ఇంటర్మీడియట్ పరీక్షలో ప్రతి పార్టునందు 25% కు తక్కువ కాకుండా వచ్చిన విద్యార్థులు, 3 సంవ॥ డిగ్రీ కోర్సుల యందు పై సంవత్సరము తీసుకోబడుదురు.

2 సంవ॥ డిగ్రీ కోర్సు : పార్టు II - తెలుగు / హిందీ.
III - లెక్కలు. ఎకనమిక్స్ మెయిన్ మరియు హిస్టరీ మెయిన్.

మనియార్డరుద్వారా గాని లేక వ్యక్తిగతంగా గాని రు. 1/- చెల్లించి అప్లికేషన్ ఫారము, ప్రాస్పెక్టసు తీసుకోవచ్చును.

ఈ కాలేజి తాలూకు యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు చాలా ఉత్తమంగా వున్నవి. ప్రావీణ్యంగల ఉపాధ్యాయులు, లేబొరేటరీ, ఆటలు, తదితర కార్యక్రమాలకు చక్కని ఏర్పాట్లు కలవు.

— ప్రిన్సిపాల్.

ఆల్జీరియా విప్లవోద్యమం

1830 వ సంవత్సరం వరకు ఆల్జీరియా నిర్దిష్టమైన జాతీయ సరిహద్దులున్న సార్వభౌమాధికారంగల ఒక దేశం. అటువంటి ఆల్జీరియా నాడు అనేక విదేశ రాజ్యాలతో దౌత్య సంబంధాలను నెరపుతున్నది. ఈ దేశం ఉత్తరాఫ్రికా నడిబొడ్డున వుంది.

ఆల్జీరియా - ఇంగ్లండు, స్పెయిన్, హాలెండ్, డెన్మార్క్, పోర్చుగల్ దేశాలతో అనేక సంధులను కుదుర్చుకుంది.

1619 - 1830 సం॥ ల మధ్య ఫ్రాన్స్ దేశమొక్కటే ఆల్జీరియాతో 57 స్నేహసంధుల్ని కుదుర్చుకుంది. ఈ 57 దఫాలు ఫ్రాన్స్ దేశం ఆల్జీరియా స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాల్ని గుర్తించింది.

గుర్తించబడ్డ సంధులు

ఈ సంధుల్ని పురస్కరించుకొనే 16 వ శతాబ్దంలో ఒకటవ ఫ్రాన్సిస్ రాజు స్పెయిన్‌కి, ఐదవ ఛార్లెస్‌కు వ్యతిరేకంగా ప్రోవెన్స్ తీరాన్ని రక్షించుకునేందుకు ఆల్జీరియా సహాయాన్ని అర్థించాడు. అలాగే, స్పానియార్డ్‌లనుండి మార్సేల్స్‌ను విముక్తిగావించేందుకు ఫ్రాన్స్ రాజైన నాల్గవ హెన్రీ ఆల్జీరియా సహాయాన్ని కోరాడు. 1797 లో ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదిరించి ఫ్రాన్స్ దేశానికి ఆహార, ఆర్థిక సహాయాన్ని అందించిన దేశం ఒక్క ఆల్జీరియా మాత్రమే! ఫ్రాన్స్ కష్టకాలంలో చిక్కుకున్నప్పుడు దానికి ఆల్జీరియా ఎంతగానో సాయపడిందని ఫ్రెంచివారే ఒప్పుకుంటారు. కాని ఈ రోజున మాత్రం ఆల్జీరియా ఫ్రాన్స్ దేశంలో అంతర్భాగమని, దానికి స్వాతంత్ర్య ప్రతిపత్తిలేదని వాదిస్తున్నారు!

1830లో ఆల్జీరియాపై జరుపబడ్డ బలవదాడి సామ్రాజ్య వాద చరిత్రలోనే అతి సిగ్గుచేటైన దాడి. ఎల్లటి నిరాయుధులేకుండా ఫ్రెంచిసైన్యం స్త్రీ, పురుషుల్ని, పిల్లల్ని హతమార్చింది. ఆస్తి పాస్తులన్నింటినీ భస్మీకరణం చేసి వేసింది. అనేకమందిని అన్యాయంగా తీశారు. మాకు మ్మడిగా హత్యలుచేశారు. అనేక ప్రాంతాలకు ప్రాంతాలనే సర్వనాశనం చేశారు. ఇక్కడ 1830 లో ఫ్రెంచి సైన్యం సాధించిన 'పవిత్ర' కృత్యాలు. ఈ యుద్ధకాలంలో ఫ్రెంచి ప్రభుత్వంచే నియమించబడ్డ ఆఫ్రికన్ కమిటీ 1833 లో యిలా ప్రకటించింది. అన్నిరకాల అమానుష చర్యలూ మాకు కరతలామలకం; మేము నాగరికతను ప్రసాదించడానికివచ్చాము.

అప్పటినుండీ, ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఆల్జీరియా దేశాన్ని తమ వలస దేశంగా మార్చుకునేందుకు ఆల్జీరియా ప్రజలమీద ఫ్రెంచి చట్టాలను, ఫ్రెంచిపరిపాలనా విధానాన్ని బలవంతాన రుద్దారు. గత 128 సంవత్సరాలనుండీ ఫ్రెంచివారికి చెందిన ప్రతి ఒక్క వినయాన్నీ ఆల్జీరియా ప్రజలు తిరస్కరిస్తూనే వస్తున్నారు. తమ మాతృదేశంపట్లనే భక్తిప్రపత్తులతో మెలగుతున్నారు; విదేశీ ఆక్రమణను వ్యతిరేకించారు; ఆల్జీరియాను తమలో అంతర్భాగం చేసుకోవడానికి ఫ్రెంచి సామ్రాజ్యవాదులు చెప్పే తియ్యటి కబుర్లన్నింటినీ తిరస్కరించారు.

ఫ్రెంచి వలస

ఆల్జీరియా ప్రజలెన్నడూ ఓటమికి జంకలేదు. 1830 - 1847 సంవత్సరాల మధ్య సామ్రాజ్యవాదులు కొనసాగించిన పైశాచిక హత్యలను ఆల్జీరియా ప్రజ లేమాత్రం సరకుగొనలేదు. అలాగే 1864 - నుండి 1871 వరకు సాగిన నిర్బంధ విధానాలవల్ల ఆల్జీరియా ప్రజల దేశభక్తి మరింత ఉద్దీపితమైనదేగాని క్షీణించలేదు. మీదుమిక్కిలి అత్యంత ధైర్యసాహసాలతో లేమికి, జాత్యహంకార విధానాలకు ఎదురొడ్డి నిల్చారు ఆల్జీరియా ప్రజలు.

ఎలాగైనాసరే ఆల్జీరియాను హస్తగతం చేసుకుని, తమ వలసదేశంగా చేయాలనే ఫ్రెంచివారు ఉద్దేశించారు. తద్వారా ఆల్జీరియా ప్రజల్ని తమ యిచ్ఛవచ్చినట్లు దోచుకోవచ్చునని ఫ్రెంచిసామ్రాజ్యవాదులు ఆశించారు. వాస్తవానికి జనరల్ బ్యూగాడ్ ఆల్జీరియాను ఫ్రెంచి వలసగా మార్చాలనే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇందుకు అనుగుణ్యంగానే ఆల్జీరియాలో స్థిరపడిపోవడానికి యిష్టపడ్డ సైనికులకందరికి బ్యూగాడ్ పెద్ద పెద్ద భూముల్ని వాగ్దానం చేశాడు. యూరోపియన్లకు స్థానికప్రజలతో సమానహక్కులుండాలని కోరాడు. క్రమేణా స్థానికప్రజల్ని పారద్రోలి వలస పెత్తందార్లకు మార్గాన్ని సుగమం చేయడమే బ్యూగాడ్ ఉద్దేశంలోని అంతరార్థం.

క్రమేణా ఫ్రాన్స్ - యూరప్‌లలోని పేదరైతుల్ని ఆల్జీరియాలోకి తరలించడానికి ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ప్రయత్నించారు. పెద్ద పెద్ద పట్టణాలైన ఆల్జీర్స్, కాన్‌స్టాంటైన్, ఓరాన్ పరిసరాలలో వీరికి ప్రత్యేకంగా గ్రామాల్ని నిర్మించి పెట్టారు. ఫలితంగా యూరోపియన్లు మొత్తం వర్తక వాణిజ్య రంగాలపై సుత్తాధిపత్యాన్ని సాధించారు; దేశంలోనిసమాజసంపదను, చమకగాలభించే కార్మిక శక్తిని ఫ్రెంచి సామ్రాజ్యవాదులు లాభాలు పొందడానికి వినియోగించుకున్నారు.

దొంగతనంగా లభించిన భూమి

ఆల్జీరియాలో నివాసమేర్పర్చుకున్న యూరోపియన్లకు భూమిని పంచేందుకుగాను పనిగట్టుకుని ఆల్జీరియా ప్రజల భూముల్ని దొంగిలించడం సాగించారు. ఫ్రెంచి వాళ్ళు రాకముందు ఆల్జీరియా సామాజిక వ్యవస్థ అంతా ప్రధానంగా తెగల రూపంలోవుండేది. అప్పుడు భూమి అంతా సమిష్టిగా వినియోగించుకునేవారు.

ఫ్రెంచివాళ్ళురాకతో, సామ్రాజ్యవాదులు ఫ్రెంచి పౌరచట్టాన్నే ఆల్జీరియాలో అమలు జరుపనిశ్చయించారు. ఫ్రెంచి పౌరచట్టం ప్రకారం ఆస్తివ్యక్తిపరం అవుతుంది. ఫలితంగా 1850 లో స్థిరనివాస మేర్పర్చుకున్న వారి భూమి ఒక లక్ష హెక్టార్లుంటే, 1900 సం॥ నాటికి ఆ భూమి 6 లక్షల హెక్టార్లకు పెరిగింది; 1952 నాటికి 27 లక్షల హెక్టార్లకు చేరుకుంది. "అధికనీళ భూములు"("డొమినియన్ లాండ్స్") పేరిట 11 లక్షల హెక్టార్ల భూమిని దేశ ప్రజల్నుండి లాక్కున్నారు.

ఆల్జీరియన్లకు మిగిలింది ఒక్క 70 లక్షల హెక్టార్ల భూమిమాత్రమే. ఇందులో 3/4 వంతు భూమి అసలు సేద్యానికే పనికిరాదు. ఆ విధంగా ఒక్క వంద సంవత్సరాల వ్యవధిలోనే వీరు తమ భూములో 2/3 వంతుల భూమిని కోల్పోయారు.

ఆల్జీరియా సామాజిక వ్యవస్థలోని అన్నివర్గాల ప్రజలపైన ఫ్రెంచి సామ్రాజ్యవాద చర్యల ప్రభావం వుంది. దేశ ప్రజలలో అనేకమంది కార్మికులుగా మారిపోయారు. వీరు నాటికీ నేటికీ బానిసలుగానే జీవితం గడుపుతున్నారు.

సామ్రాజ్యవాద విధానంవల్ల మరో ప్రభావంకూడా దేశ ప్రజలపైన పడింది. ఆల్జీరియాలో స్థిరపడిపోయిన ఫ్రెంచి యూరోపియనులు చేసుకునే దిగుమతులకు ఆల్జీరియా ఎగుమతుల్ని డబ్బుగా చెల్లించేవారు. ఫలితంగా, ఎంత అధికంగా ఉత్పత్తి జరిగినా అది ఆల్జీరియా ప్రజావసరాలకు దక్కేది కాదు. సామ్రాజ్యవాదుల అధిక లాభాలకు దేశీయ ఉత్పత్తిని అంతా వినియోగించుకునేవారు.

గోధుమ పంట

ఉదాహరణకు, స్థానిక ప్రజలకు గోధుమ ఆహారం నిశ్చితాహారంగా వుంటూవుండేది. అటువంటిఫ్రెంచి సామ్రాజ్యవాదులు, ఆల్జీరియాను ఆక్రమించుకోవడంతో గోధుమ ఆహారం చాలీ చాలనిదిగా వుంది 1811 లో ఒక్కొక్క ఆల్జీరియాను 5 కిలోల కాయధాన్యాల్ని వినియోగించుకుంటే, 1901 లో 4 కిలోల కాయధాన్యాల్ని మాత్రమే వినియోగించేయగల్గేవాడు. 1945 లో 2 కిలోల్లు, 1955 లో అంతకన్నా తక్కువ కిలోల కాయధాన్యాన్ని వినియోగించేశాడు.

దేశప్రజలుసమిష్టిగాఅనుభవిస్తున్న భూమిని ఖండఖండాలుగా విభజించడంతో పశుగ్రాసానికి సరిపడా భూమి లేకపోయింది. తద్వారా 1914 లో ఆల్జీరియాలో 90 లక్షల పశు సంపదవుంటే, 1950 లో 40 లక్షల పశువులు మాత్రమేవున్నాయి.

5 లక్షల హెక్టార్ల సారవంతమైన భూమిని ద్రాక్షతోటల కోసం వినియోగించారు. ఈ భూముల్ని అసలు హక్కుదార్లయిన ఆల్జీరియా ప్రజల్నుండి గుంచుకోవడమేకాదు, వారికి నిశ్చితాహారమైన గోధుమను పండించుకోకుండా, వారికి అవసరంలేని మరోపంటను పండించడానికే సామ్రాజ్యవాదులు ఈ భూముల్ని వినియోగించారు.

చనిపోడానికి హక్కు!

దేశంలోని భూమిని విదేశీయులకు కట్టబెట్టడంతో మరో విషఫలితం సంభవించింది. ఏమంటే దేశమంతటా నిరుద్యోగదేవత తాండవిస్తోంది.

ఆల్జీరియాలో స్థిరపడిపోయిన ఫ్రెంచి, యూరోపియన్ల చేతుల్లో భూమిఅంతా ప్రోగుపడి వుండడంతో, యాంత్రిక వ్యవసాయం ప్రారంభమైంది. తద్వారా స్థిరనివాసుల పంటలు బాగా పండించుకుని, ఎగుమతుల్ని అభివృద్ధిచేసుకునేవారు. ఇదే సమయంలో యాంత్రిక వ్యవసాయం అమల్లోకి రావడంతో ఫ్రెంచి ట్రాక్టర్ల కోసమూ, తదితర వ్యవసాయక యంత్ర సామగ్రి కోసమూ డిమాండ్ పెరిగిపోయింది.

నిరుద్యోగులైన ఆల్జీరియన్లకు గడచిన పరిశ్రమల్లో ఉద్యోగవసతి కల్పించినట్లయితే పరిస్థితి అంతప్రమాదకరంగా వుండేది కాదు; ట్రాక్టర్లు, కోతయంత్రాలు రావడంతో నిరుద్యోగులైనవేలాదివ్యవసాయకూలీలను ఈ యంత్రసామగ్రిని ఉత్పత్తి చేయడంలో వినియోగించినా పరిస్థితి ఇంత తీవ్రంగా వుండేదికాదు. ఆల్జీరియాలో ఎటువంటి పరిశ్రమలూ నెలకొల్పకూడదనుకొనేది ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ఉద్దేశమైనప్పుడు వలసదేశంలో అటువంటి యంత్ర పరిశ్రమల్ని నెలకొల్పడం అనే సమస్యేలేదు.

అవిధంగా యింక ఆల్జీరియా ప్రజలకు మిగిలింది ఏమిటంటే - తమ స్వదేశంలో ఆకలితో, కరువుతో అలమటిస్తూ చచ్చిపోడానికిమాత్రమే వారికి హక్కు వుంది!

అయితే ఆల్జీరియా కథ యింతటితోనే అంతంకాలేదు; యింకాచాలా చాలా ఘటనలు సంభవించనున్నాయి, సంభవిస్తున్నాయి.

సర్వస్వం కోల్పోయి, నిరుద్యోగులైన ఈ శ్రామికులంతా బతకటమే ఒక తప్పుగా వుంది సామ్రాజ్యవాదులకు. అంచేత వీరంతా తమ తమ భార్యాబిడ్డల్ని, యిళ్ళను, స్వదేశాన్ని వదలి పోవాలంటూ సామ్రాజ్యవాదులు వత్తిడిచేస్తున్నారు. తద్వారా వీరు పొట్టచేతబట్టుకుని సంపాదన నిమిత్తం ఎక్కడికో వలస వెళ్ళాలన్నమాట!

ఆల్జీరియా శ్రామికులు ఫ్రాన్స్ దేశానికి వలస వెళ్ళితే ఉద్యోగాలు దొరకడం కష్టం. ఒకవేళ దొరికితే పూట గడవని జీతాలు 1955 సం॥ నుండి వీరిసందర్శిని స్వదేశానికి వెళ్ళనివ్వకుండా నిర్బంధిస్తున్నారు. ప్రతిరోజూ ఏదో ఒక విధంగా అరెస్టులు జరుగుతున్నాయి; జైలుశిక్షలు విధిస్తున్నారు; నానా చిత్రహింసలు పెట్టేస్తున్నారు; ఊరితీయడంకోసం వారిని విమానంలో ఆల్జీర్స్‌కు కొని రావడంకూడా కద్దు.

ఆల్జీరియా ప్రజల ఆస్తిని, భూముల్ని స్వాధీనం చేసుకోవడంతోనే ఫ్రెంచి సామ్రాజ్యవాదులు సంతృప్తి చెందలేదు. ఆల్జీరియా ప్రజల భాషా, సంస్కృతుల్ని, మతాన్నికూడా అణగద్రొక్కారు. ఆల్జీరియాలో అరబిక్ భాషకు విదేశీ భాష కున్నంత ప్రతిపత్తి వుంది. ముస్లిం మతసంస్థ లన్నింటిపైన ఫ్రెంచి అధికారులే పెత్తనం చెలాయిస్తున్నారు.

ఆ విధంగా వలస విధానం ఆల్జీరియాలో జేళ్ళూనడంతో, ఆల్జీరియా జాతి. నైతిక, సాంఘిక, ఆర్థిక పతనానికే దారితీస్తుంది.

ఆల్జీరియాలో వలస పాలనకు శాంతియుత పద్ధతుల ద్వారా స్వస్తి చెప్పవచ్చునని ఆల్జీరియా ప్రజలు చాలకాలంనుండి భావిస్తూవచ్చారు. ద్వితీయ ప్రపంచయుద్ధంతో నిర్బంధ విధానానికి భానిసత్వానికి చావు దెబ్బ వాటిల్లిందని వారు భావించారు. మన్మందు విధాన ప్రణాళికలోని స్వేచ్ఛ, శాంతి, సౌభ్రాతృత్వం అనే మహోన్నతశాసనాలు ప్రాతిపదికగా ప్రపంచమంతాపురోగమిస్తుందని ఆల్జీరియన్లు భావించారు.

అంచేతనే, నాజీలు ఓడిపోయిన రోజున, మే 8, 1945. అన్నిదేశాల ప్రజలవలెనే ఆల్జీరియా ప్రజలుకూడా ఆరోజున నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా స్వేచ్ఛా మానవాళి సాధించిన విజయోత్సవంగా జరుపుకొంటారు.

ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ముష్కరచర్యలు

ఇన్ని విధాలుగా వున్న ఆల్జీరియా ప్రజల కోర్కెల్ని ఫ్రెంచివాళ్ళు పైశాచికంగా అణచివేశారు. 45 వేల మంది నిరాయుధులైన, అమాయిక ఆల్జీరియన్లను తమ పోట్టన పెట్టుకున్నారు. ఇదే - ఆల్జీరియా ప్రజలు మే 8 ఉత్సవం జరుపుకోడంలో అర్థం.

శాంతియుత పద్ధతులద్వారా తమ కోర్కెలు పరిష్కారంకావని తెల్సుకున్న తరువాత, ఆల్జీరియా ప్రజలు అనేక సంవత్సరాలుగా ఫ్రెంచి అధికారులు విధించిన 'చట్టబద్ధ చట్రం'లోనే తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరుసల్పుతూ వచ్చారు. అయినా వారినందరినీ ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఏమాత్రం కనికరంలేకుండా బైదీలుగాచేసి, చిత్రహింసల పాల్జేసి, హత్యలుచేసి, ద్వీపాంతరం పంపించారు.

ఎన్ని విధాలుగా పరిష్కార మార్గాన్ని కనుగుండామన్నా వీలుకాని ఆల్జీరియా ప్రజలు తుదకు ఫ్రెంచి నిర్బంధ విధానాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1793 లో ఫ్రెంచి ప్రజలు జరిపిన మహోన్నత పోరాటమే ఆల్జీరియా ప్రజలకు పొరవడి పెట్టింది.

ఫ్రెంచి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా 1954 నవంబర్ 1 న ఆల్జీరియా ప్రజలు తిరుగుబాటు చేశారు. ఆరోజున వినపడ్డ తుపాకి మోతలు, బాంబు ప్రేలుళ్లు - పోరాటానికి, త్యాగానికి సమయ మాసన్నమైందని ఆల్జీరియా జాతి కంతటికీ పిలుపు నిచ్చాయి.

నాటినుండి ఆల్జీరియా యుద్ధం కొనసాగుతూనే వుంది.

ఆంధ్రప్రదేశ్ రిక్షా డ్రైవర్స్ ఫెడరేషన్

స్థాపించాలని రాజమండ్రి రిక్షా వర్కర్సు యూనియన్ మహాసభ తీర్మానం

రాజమండ్రి, జూన్ 10

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడ్డ అన్ని రిజిస్టర్డు రిక్షా వర్కర్సు యూనియన్‌లను ఒక ఫెడరేషనుగా కలిపి పని చేయాలని, ఆంధ్ర ప్రదేశ్ రిక్షా డ్రైవర్సు ఫెడరేషన్‌ను స్థాపించాలని రాజమండ్రి రిక్షా వర్కర్సు యూనియన్ 4వ వార్షికమహాసభలో తీర్మానించారు. అందుకు ఈ క్రింది వారితో అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు జి. ఎస్. బాలాజీదాస్ (అధ్యక్షులు), గేదల సూర్యనారాయణ (కన్వీనర్), ఎల్. సుబ్బన్న, త్రుళ్ళ పైడయ్య (రాజమండ్రి) బి. రామారావు (నిడదవోలు), పైరిగాని గనిరాజు (రామచంద్రపురం), చింతపల్లి అప్పారావు (శాకినాడ) కె. వీరరాఘవులు నాయుడు (అమలాపురం). ప్రతి యూనియన్ నుండి ఒకరిని 'కో ఆప్ట' చేసుకోవాలని తీర్మానించారు.

ఈమహాసభ శ్రీ జి. ఎస్. బాలాజీదాస్‌గారి అధ్యక్షతను మినర్వా టాకీస్‌లో జరిగింది. మహాసభలో పాల్గొనే నిమిత్తం రిక్షా కార్మికులంతా ఒకపూట రిక్షాలు త్రొక్కడం మానివేశారు.

అధ్యక్షులు శ్రీ బాలాజీదాస్‌గారు తమ ఉపన్యాసంలో, నిరుద్యోగ నివారణకు ప్రభుత్వం తయారుచేస్తున్న పథకాలు సక్రమంగా అమలుజరగకపోయినా పైకిల్‌రిక్షా వృత్తి అసంఖ్యాకులైన నిరుద్యోగులకు అందుబాటులో వుందన్నారు. రాజమండ్రి పట్టణంలోనే 2 వేలకు పైగా యీ వృత్తిపై ఆధారపడి వున్నారన్నారు. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక లక్షమంది యీ వృత్తిపై బ్రతుకుతున్నారు. గ్రామసీమలలో భూములు కోల్పోయి, రుణగ్రస్తులై హెచ్చుభాగం యీ వృత్తులు చేబట్టుతున్నారు. వీరు కాకుండా చదువుకుని నిరుద్యోగులై రాత్రుళ్లు రిక్షా త్రొక్కే యువకులనేకులుకూడా కలరన్నారు.

రాష్ట్రంలోని రిక్షా డ్రైవర్ల సంఘాలు ఒక ఫెడరేషన్‌గా ఏర్పడి తమ కష్టనిష్ఠురాలను ప్రభుత్వదృష్టికి తీసుకొని వెళ్ళాలని కోరారు. జూన్ తమ కష్టాలను నివారించుకోవడంతో బాటు ఈవృత్తిలో వస్తున్న అరాజక జీవితాన్ని పోగొట్టుకోవడానికి కృషి చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్సుకు లోబడి పనిచేయాలని, ఈ వృత్తిలో దొరబడే తప్పుడు వ్యక్తులను వేరు చేయాలని, త్రాగుడు, జూదం, బ్రాకెటు మొదలగుదురలవాట్లకులోను కాకుండా వుండాలని అన్నారు. ప్రజల యెడల వినయ విధేయతను అలవర్చుకోవాలని, పొరబాటున ఎవరైనా రిక్షాలో వస్తువులను మరచిపోతే సంఘంద్వారా లేక పోలీసు స్టేషను ద్వారా ఆ వస్తువులను తిరిగి యిచ్చేందుకు పూనుకోవాలని, ఈ బాధ్యతలు నిర్వహించడానికి యూనియన్లు పూనుకోవాలన్నారు.

కార్యదర్శి శ్రీ గేదెల సూర్యనారాయణగారు వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. దానిని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ పెదిరెడ్ల వీరన్నగారు, ఆది నారాయణ చౌదరిగార్లు దేశంలో కార్మికోద్యమం గురించి ఉపన్యసించారు.

రిక్షాలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంవారు తలపెట్టిన పథకం ద్వారా రిక్షావృత్తికేప్రమాదం ఏర్పడినందున, ఈ విషయాలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అధికారులతో మాట్లాడే నిమిత్తం ఒక రాయబారవర్గాన్ని పంపాలనీ, ఈ రాయబారంలో వర్తకసంఘ ప్రతినిధిని కూడ పంపవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

రాజమండ్రిలో రిక్షా స్టాండు ఏర్పరుస్తామని రెండేళ్లక్రితం మునిసిపాలిటీవారు తమ బడ్జెటులో డబ్బు కేటాయించినా అమలుజరపకపోవడంపట్లు తమ నిరసన తెలియచేస్తూ స్థైర్యమ్‌తో కలసి మాట్లాడుటకు ఒక కమిటీని నియమించారు.

సభలో ఇంకా ఈ దిగువ తీర్మానాలు చేశారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో రిక్షాకార్మికులకు ఇతోధికంగా వైద్యసౌకర్యం కల్గించాలి.

రిక్షాలో ఇద్దరు కూర్చునేందుకు వీలుగా రూల్సును మార్చాలి. రిక్షాలకు కావలసిన ట్యూబులు, యితర సామగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోయినందున, వాటి ధరలను కంట్రోలు చేసి సప్లయి అయ్యేటట్లు ప్రభుత్వం చూడాలి.

ఆంధ్ర ప్రదేశ్‌లో రిక్షా కార్మికులకు జీవన పరిస్థితులపై సమగ్రమైన పరిశీలన జరిపేందుకు ప్రభుత్వం పూనుకోవాలి.

ఈ క్రిందివారితో నూతన కమిటీని ఎన్నుకున్నారు:

శ్రీ పెదిరెడ్ల వీరన్న (అధ్యక్షులు), శ్రీయుతులు ఎల్. సుబ్బన్న, మోతాజాన్ (ఉపాధ్యక్షులు), గేదెల సూర్యనారాయణ (కార్యదర్శి), బొడ్డు నారాయణ, వనుం ఎరకయ్య (సహాయ కార్యదర్శులు), త్రుళ్ళ పైడయ్య (కోశాధికారి), మరో 16 మంది సభ్యులు.

కళా ప్రభాసవారి నాటకి ప్రదర్శనం

తెనాలి కాలేజి నూతన భవన సహాయార్థం

తెనాలి, జూన్ 8

తెనాలి వి. యస్. ఆర్. కళాశాల నూతన భవన సహాయార్థం మద్రాసు కళాప్రభాసవారి "మనోహర" నాటకం నిన్న రాత్రి తెనాలి మునిసిపల్ బాలుర హైస్కూలు ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించిన పెండాలులో రెండవదఫాప్రదర్శింపబడింది. నాటకంలోని పాత్రధారులందరు చాలా చక్కగా నటించారు. ప్రదర్శనానికి ముందు శ్రీ రమణారెడ్డిగారు మాజిక్ ప్రదర్శనం గావించారు.

నేటి సాయంకాలం తెనాలి వి. యస్. ఆర్. కళాశాల ఆవరణలో కాలేజి కమిటీవారి యాజమాన్యాన కళా ప్రభాసలోని నటీ, నటులకు సన్మానం జరిగింది. సభకు కాలేజి కమిటీ అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీరాములుగారు అధ్యక్షత వహించారు. నటీ నటులను సభికులను జగ్గయ్యగారు పరిచయంచేశారు. ఆయనకు కమిటీ తరఫున సన్మాన పత్రాన్ని వెండి కేస్కెట్‌లో పెట్టి సమర్పించారు. అధ్యక్షులు సన్మాన పత్రం చదివి నటీనటవర్గానికి పుష్పమాలలు స్వాగతపత్రాలు సమర్పించారు.

కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ అంచా అహోబలరావుగారు కాలేజి ప్రారంభంలో తెనాలి పురపాలక సంఘంవారు, శ్రీ పిల్లలమర్రి రామమూర్తిగారు భూరి విరాళం ఇచ్చి తోడ్పడినందుకు కమిటీ తరఫున కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

నాటకం టిక్కెట్ల ద్వారా మొదటి నాటకానికి రు 54,000 లు, రెండవనాటకానికి రు 49,400 లు, కమిటీ సభ్యత్వంద్వారా రు30,000లు లభించాయి. ఈ దిగువ పేర్కొన్న దాతలు ఒక్కొక్క గది నిర్మించి ఇస్తామని వాగ్దానంచేశారు.

శ్రీ యార్లగడ్డ రంగనాయకులు, తిరుపతిరాయుడు (కారంచేడు); శ్రీమతి నల్లూరి వనజాక్షమ్మ; శ్రీమతి గుమ్మడి హనుమాయమ్మ; శ్రీ నన్నపనేని భాస్కరరావు; శ్రీయుతి వెన్నం సీతారామమ్మ; శ్రీ వాసిరెడ్డి కృష్ణప్రసాదు, అందే కొండయ్య (పెదపాలెం); వాసిరెడ్డి వెంకటప్పయ్య (చినపాలెం); శ్రీ పిందోట వెంకటరత్నం (తెనాలి); శ్రీ కోగంటి అంజయ్య (తెనాలి); శ్రీ మతి గట్టవనేని మాణిక్యమ్మ; శ్రీ ఈదర తాతయ్య. వీరందరికి కమిటీవారు కృతజ్ఞతలు తెలిపారు.

"కళాప్రభాస" తరఫున శ్రీ గుమ్మడి జగ్గయ్యగారు, మాట్లాడుతూ తాము ఎల్లప్పుడు ఇట్టి మంచి పనులకు సహాయపడగలమన్నారు. సినిమావారికి బయట ప్రపంచంతో సంబంధం లేదనే అపవాదును పోగొట్టుకొనుటకు కృషి చేయగలమన్నారు. వృత్తిని బట్టి సినిమా కళ విచిత్రమైనది, మిగతా ప్రపంచంతో కూడా మాకు సానుభూతి కలదన్నారు. జాతీయ నిర్మాణం విషయంలో సహాయపడుటకు ఎవరికీ తీసిపోమన్నారు.

శ్రీ పి వి. సుబ్బారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

రాయన్నపేటలో గ్రంథాలయ స్థాపన

రాయన్నపేట, జూన్ 8

ఖమ్మంజిల్లా మధిర తాలూకా రాయన్నపేట గ్రామంలో నిన్న సాయంత్రం యువజన సంఘంవారిచే "కృష్ణ గ్రంథాలయం" స్థాపించబడింది. కార్యదర్శిగా శ్రీ బావా రామారావు చౌదరిగారు ఎన్నికైనారు.

లేఖలు

దేశ పునర్నిర్మాణంలో పక్షపాతం తగునా?

మహాశయా,

గతవారంలో ఢిల్లీలో జరిగిన సమాజాభివృద్ధి మహాసభకు కేంద్ర సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ వారొక నివేదిక సమర్పిస్తూ, సమాజాభివృద్ధి పథకాల పరిపాలనలో ప్రజల సహకారం తగినంత లేదని తెలియజేశారు. ఇది గుర్తెరిగినందులకు చాల సంతోషం.

అయితే ఈ లోపం ఎక్కడుంది? దానికి పరిష్కార మార్గమేమి? అని ఆలోచించకపోవడం విచారకరం. సమాజ పునర్నిర్మాణంలో ప్రతిపక్షాలవారిని బుద్ధిపూర్వకంగా దూరంచేస్తూ, అధికారంలోని పక్షం అహంకరించుకుంటున్నది.

ఉదాహరణకు మా ఊరవకొండ జాతీయ విస్తరణ కేంద్రము గత అక్టోబరులో ప్రారంభించబడింది. సలహాసంఘంలో ముఖ్యంగా ప్రతిపక్షాలవారికి తగిన ప్రాతినిధ్యం యివ్వవలెనని కోరుతూ గత డిసెంబరులో గుత్తితాలూకా కమ్యూనిస్టు పార్టీ మహాసభలో తీర్మానించబడింది. ఆ తీర్మానం ప్రతి బి. డి. వో. గారికీ, జిల్లా కలెక్టరుకూపంపబడింది. దాదాపు ఆరుమాసాలు గడిచినా కనీసం అధికారులనుండి జవాబు రాలేదు. కమ్యూనిస్టుపార్టీ తరఫున యద్దరిని సలహాసంఘ సభ్యత్వానికి సూచించారుకూడ. కాని అవన్నీ చెవిటివానినుండు శంఖం వూదినట్లయింది. దాదాపుఅందరూ కాంగ్రెస్ పక్షానికి చెందినవారితో సలహా సంఘం ఏర్పాటుయింది.

దాదాపు ప్రతిచోటా యిట్లాగే వుంటున్నది. జిల్లా ప్లానింగ్ కమిటీలు గూడా యింతే. పార్లమెంటులో, అసెంబ్లీలో ఎన్నుకోబడిన సభ్యుడుంటేనో, లేదా పంచాయతీ అధ్యక్షుడుగా వుంటేనో యింక విధిలేక కమిటీలలో వేసుకొనడం జరుగుతున్న దేగాని, స్పష్టంగా ప్రతిపక్షాలకు ప్రాతినిధ్యం లేదు.

ఇది జాతీయ పునర్నిర్మాణ కృషికి వ్యతిరేకం అవునో, కాదో యోచించుకొమ్మని నేను సమాజాభివృద్ధి శాఖను కోరుతున్నాను. జాతీయ విశాస కేంద్రాలను కాంగ్రెసు విశాస కేంద్రాలుగనూ, సమాజాభివృద్ధి పథకాలను కాంగ్రెసు అభివృద్ధి పథకాలుగనూ ప్రతిపక్షాలు, ప్రజలూ భావించుకొంటే అందులో ఆశ్చర్యమేమంది?

ఇట్లు,
బంకా చిన్నరామప్ప.

ఒంగోలు ప్రభుత్వ పాఠశాల పరిపాలన

మహాశయా,

ఒంగోలు ప్రభుత్వ సెకండరీ స్కూలులో ఈ సంవత్సరము ఒక సెక్షను నేవుంచి ఒక సంవత్సరము ఎమర్జెన్సీ కోర్సును నడుపుతున్నారు. అసలు అడ్మిషన్లే సెప్టెంబరులో జరిగాయి. తరువాత తెలుగు పాఠ్యగ్రంథ నిర్ణయం నవంబరులో జరిగినది. ఇట్టి పరిస్థితులలో పాఠశాల బోధన ఏ విధంగా వుంటుందో ఊహించుకోవచ్చును.

ఇక విద్యార్థుల వేతనాలు అర్ధ సంవత్సరం గడిచినా అతీగతీ లేకుండా పోయాయి. 6 నెలలు గడిచిన తర్వాత మార్చిలో ఇచ్చినారు. తదుపరి మార్చి నెల వైయిపెండు మొదలు ఇంతవరకు అమలుకాలేదు.

ఇట్లు
సి. శేషగిరిరావు

దేవరకొండతాలూకాలో ఆస్పత్రులు

మహాశయా,

దేవరకొండ తాలూకాలో 207 గ్రామాలు వున్నాయి. ఈ తాలూకాలో తగినన్ని ఆస్పత్రులులేవు. ఈ సంవత్సరం గ్రామ గ్రామాన సుకూచికం వ్యాపించింది. కొన్ని వందలసంఖ్యలో పసిపిల్లలు, పెద్దవారు చనిపోయారు. కొన్ని గ్రామాల్లో కలరాతగిలి కొంతమంది చనిపోయారు. వైద్యసౌకర్యాలు మాత్రం శూన్యం. ప్రభుత్వం ఏర్పాటుచేసిన వైద్యశాలలు ఒకటి రెండు వున్నప్పటికి అందులో మందులు వుండవు.

కాబట్టి రెవెన్యూ ఫిర్కాకు ఒక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటుచేసి, ప్రజలకు వైద్యసౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను.

ఎస్. వాసుదేవు, దేవరకొండ.

నాగార్జున సాగరు ప్రాజెక్టు నిర్మాణం

మహాశయా,

హైద్రాబాదులో మే నెల 23 తేదీన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాలను బట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టు వల్ల నెల్లూరు జిల్లాలోని రైతాంగానికి పక్క చుక్కనీరు గూడా అందదనే భయం కలుగుతోంది. ఢిల్లీ ప్రభుత్వంవారి ఆలోచన మొద

అణ్వాస్త్ర పాటవ పరీక్షలపై నిపుణుల చర్చలు

కృశ్చేవ్‌కు ఐక్ వ్రాసిన జవాబులోని అంశాలు

జూలై 1 న జెనీవాలో జరగాలని సూచన

వాషింగ్టన్, జూన్ 10

రహస్యంగా జరిపే అణ్వాస్త్ర పాటవ పరీక్షలను పరిశీలించేందుకు ప్రాక్పశ్చిమ దేశాల నిపుణుల సమావేశాన్ని జూలై 1 న జెనీవా ప్రాంతంలో జెనీవాలో జరపాలని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కు వ్రాసిన లేఖలో సూచించారు.

ఈ చర్చలను మే 80 న మాస్కోలో ఏర్పాటు చేయాలంటూ కృశ్చేవ్ చేసిన సూచనకు ఐసెన్‌హోవర్ హర్షం తెలిపుచ్చారు. అయితే యీ సమావేశం జెనీవాలో జరపటమే అమెరికాకు సౌలభ్యంగా వుంటుందని ఐక్ తన లేఖలో పేర్కొన్నారు. స్విట్జర్లాండ్ ప్రభుత్వంకూడా జెనీవాలో జరపటానికి అమోదించినదని ఆ లేఖలో వ్రాశారు.

ఈసమావేశంలో పశ్చిమరాజ్యాల తరఫున అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, బహుశా మరికొన్ని దేశాల ప్రతినిధులుహాజరవుతారని ఐసెన్‌హోవర్ కృశ్చేవ్‌కు తెలియజేశారు.

కృశ్చేవ్ సూచించిన విధంగా చెకోస్లావేకియా, పోలాండ్ దేశాల నిపుణులు కూడా పాల్గొనటానికి తమకు ఎట్టి అభ్యంతరమూలేదని ఆయన తన లేఖలో తెలిపారు.

భారతదేశం వంటి తటస్థదేశాలను కూడా ఈసమావేశానికి ఆహ్వానించాలంటూ కృశ్చేవ్ చేసిన సూచనను ప్రస్తావించి, ఐసెన్‌హోవర్ ఇలా అన్నారు:

మాత్రప్రాయంగా ఈ సూచనకు మా అభ్యంతరంలేదు. అయితే ఈ చర్చలు నిపుణులమధ్య జరుగుతాయి కనుక, తటస్థ రాజ్యాల ప్రతినిధులను ఆహ్వానించినందువల్ల ప్రయోజనం తుంటే తేదీ ముందు చర్చించి, తేల్చవలసిన విషయం అని తాము భావిస్తున్నట్లు ఆయన తన లేఖలో వ్రాశారు.

మాస్కో చర్చలు

బ్రిటిషు తాత్కాలిక ప్రధాని ప్రకటన

లండన్, జూన్ 10

శిఖరాగ్రసభ సన్నాహాలను గురించి మాస్కోలో పశ్చిమరాజ్యాల రాయబారులకు, సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికోకు మధ్య జరుగుతున్న చర్చలలో "శాంతపరమైన అభివృద్ధి" సాధ్యమైనదని బ్రిటిషు పార్లమెంటులో తాత్కాలికప్రధాని ఆర్. ఎ. బట్లర్ నేడు ప్రకటించారు.

శిఖరాగ్రసభ సన్నాహాలు ఎంతవరకు వచ్చాయని పలువురు సభ్యులు చేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ బట్లర్ పై విధంగా తెలిపారు.

మాస్కోలో జరుగుతున్న దౌత్య సంప్రతింపుల విధానాలు రహస్యంగా వుంచాలని సోవియట్ చేసిన సూచనను పశ్చిమ రాజ్యాలు అంగీకరించాయనీ, అందుచేత వాటి విధానాలను ప్రకటించటం సాధ్యంకాదనీ బట్లర్ చెప్పారు.

కొల్లేరు భూములో సహకార వ్యవసాయం

కళావెంకట్రావుగారి వివరణ

ఏలూరు, జూన్ 10

కొల్లేరు లంకల్లో సహకార వ్యవసాయాన్ని ప్రయోగాత్మక చర్యగా ప్రారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించినదని ఆంధ్ర రెవెన్యూ మంత్రి శ్రీ కళావెంకట్రావు యిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ తెలియజేశారు.

సహకార వ్యవసాయంకోసం పెద్దేసి యకరాలు చొప్పున రెండు భూఖండాలను కేటాయించామనీ, వాటిని సహకార వ్యవసాయ సంఘాలకు అప్పజెప్ప దలచామని ఆయన తెలిపారు.

ఇప్పుడా భూములను సాగుచేసుకొంటున్న వ్యవసాయ కూలీలందరినీ సభ్యులుగా చేర్చుకుంటామన్నారు.

సహకార వ్యవసాయం ఎంతవరకు జయప్రదమైనదీ తెలుసుకోవడానికి కనీసం రెండేండ్లు పట్టవచ్చునని శ్రీ కళావెంకట్రావుగారన్నారు.

సోషలిస్టు పార్టీ జాతీయ కమిటీ

జూలై 4 న హైదరాబాద్‌లో సమావేశం

హైదరాబాద్, జూన్ 10

సోషలిస్టుపార్టీ జాతీయ కమిటీ సమావేశం ఇక్కడ జూలై 4, 5, 6 తేదీల్లో జరుగనుందని నేడిక్కడ పార్టీ కేంద్ర కార్యాలయం వారు ప్రకటించారు.

ఈ సమావేశంలో పార్టీ అనుసరించవలసిన కార్మిక విధానాన్ని, యమ్ ఆర్. ఎ. పట్ల పార్టీ వైఖరిని నిర్ణయించగలరని ఆ ప్రకటనలో తెలిపారు.

అస్సాం, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో కాసనోల్లంఘనోద్యమాలను ప్రారంభించే విషయంకూడా సమావేశంలో చర్చకు వస్తుంది.

మద్రాసు రాష్ట్రంలో మరో రెండుపార్టీలు

రాష్ట్రపార్టీలుగా గుర్తింపు

మద్రాసు, జూన్ 10

ఎన్నికల కమిషన్ మద్రాసు రాష్ట్రంలో ఇండియన్ నేషనల్ డెమొక్రాటిక్ కాంగ్రెసును, ద్రవిడ మున్నేత్ర కజగాన్ని రాష్ట్రపార్టీలుగా గుర్తించుకూ ప్రకటన చేసింది.

ఆంధ్రప్రదేశ్ ఎగువ సభకు కాంగ్రెసుఅభ్యర్థులు

అధికార ప్రకటన

హైదరాబాద్, జూన్ 10

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెసు తరఫున పోటీ చేయటానికి 21 మంది అభ్యర్థులను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు అమోదించారు. ఈ 21 మందిలోను నలుగురు స్త్రీలు కలరు.

కాంగ్రెసు అభ్యర్థుల పట్టికను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ విడతల రంగారెడ్డిగారు నేడిక్కడ ప్రకటించారు.

కాంగ్రెసు అభ్యర్థుల పేర్లు ఇవి: జె. సి. నాగిరెడ్డి, మద్దూరి సుబ్బారెడ్డి, ఎస్. ఎమ్. విలియమ్స్, ఆర్. సీతారామయ్య, ఎమ్. వి. సుబ్బరాజు, శ్రీమతి డి. లక్ష్మిబాయిఅమ్మ, గొట్టిపాటి బ్రహ్మయ్య, బి. రమాకాంతిరావు, శ్రీమతి బి. సీతామహాలక్ష్మమ్మ, మహమ్మద్ గౌలిబ్, సి. హెచ్. పరశురామనాయుడు, శ్రీమతి భారతీదేవి రంగా, జి. అప్పలస్వామి, రావు అచ్చయ్యరావు, పద్మ విభూషణ మాడపాటి హనుమంతరావు, అబ్బయ్యగౌడ్, ప్రతాపరెడ్డి, భూపరెడ్డి, జగన్నాథం, ఇరని లింగయ్య, శ్రీమతి షైన్ ఉన్నిసా బేగం.

శాసనసభ నియోజకవర్గంనుంచి పి. డి. ఎఫ్ - కమ్యూనిస్టుపక్షం తరఫున మద్దూరు మెహిద్దీన్, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, గుంటూరు భాపయ్య, బసుట్లు సదాశివన్‌గార్లు పోటీచేస్తున్న సంగతి పాఠకులకు విదితమే.

బర్మా తటస్థత

యూ-పునరుద్ఘాటన

రంగూన్, జూన్ 10

తాను ప్రధానమంత్రిగా వున్నంతకాలం అధికారం కమ్యూనిస్టుల చేతుల్లోకి పోకుండా చూడగలనని బర్మా ప్రధాని యూ-నూ గతరాత్రి బర్మా పార్లమెంటులో మాట్లాడుతూ అన్నారు.

అయితే కమ్యూనిస్టులు అధికారంలో వుండాలని ప్రజలే నిర్ణయించితే దానికెవరూ అభ్యంతరం చెప్పరాదని ఆయనన్నారు.

తన నూతన ప్రభుత్వంపై ప్రతిపక్షం తెచ్చిన విశ్వాస రాహిత్య తీర్మానాన్ని వోడించేందుకుగాను సిద్ధాంతరీత్యా కమ్యూనిస్టులకు సన్నిహితంగావుండే జాతీయ ఐక్యసంఘటన వారితో ప్రధాని యూ-నూ చేతులు కలిపారని ప్రతిపక్షం వారు ఆరోపించారు. అందుకు సమాధానంగా ప్రధాని యూ-నూ పై విధంగా చెప్పారు.

విశ్వాస రాహిత్య తీర్మానాన్ని సభవారు 127-119 వోట్లతో నిరాకరించారు.

ప్రధాని యూ-నూ మాట్లాడుతూ కేవలం 8 వోట్ల తేడాతో మాత్రమే తీర్మానం వోడిపోయింది కాబట్టితనకు పార్లమెంటులో తగినంత మెజారిటీ గలదనిభావించడంలేదన్నారు. అందువలన ప్రజలను నుండి తిరిగి ఆదేశం పొందడానికి తాను వెళుదీయనన్నారు. అయితే పార్లమెంటును రద్దుచేసే విషయాలలో తానింకా ఒక నిర్ణయానికి రాలేదని ఆయన తెలిపారు.

తాను ప్రధానమంత్రిగా వున్నంతకాలం ప్రస్తుతమున్న తటస్థవిదేశాంగ విధానంలో ఎలాంటి మార్పు వుండదన్నారు.

పెట్రోలియమ్ సరకుల వాడకం

పరిమితం చేయటానికి కేంద్రప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, జూన్ 10

భారతదేశం ఎదుర్కొంటున్న విదేశీ ద్రవ్యమారకం యిబ్బందుల దృష్ట్యా, విదేశాలనుంచి దిగుమతయ్యే పెట్రోలియమ్ సరుకుల వాడకాన్ని పరిమితం చేయటానికి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

అయితే పెట్రోలు రేషనింగ్‌ను మాత్రం అమలు జరపబోరని తెలుస్తోంది.

[illegible] 10

[illegible] మూడు నోజిల్లోను [illegible] జిల్లాలో వడ [illegible] తిరిగి 7 గురు చనిపోయారు. వారిలో యిద్దరు పిల్లలు కూడా వున్నారని వార్తలు తెల్పుతున్నాయి.

పాటవ పరీక్షల నిషేధంపై చైనాలో తనిఖీ కేంద్రం

నెలకొల్పడం అవసరం కావచ్చునని అమెరికావిదేశాంగమంత్రి డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 10

అణ్వాయుధ నిషేధాన్ని అజమాయిషీ చేసే విషయంలో ఏలాంటి ఒప్పందం కుదుర్చుకొన్నప్పటికీ చైనాలో తనిఖీ కేంద్రం నెలకొల్పడమనేది ఆ ఒప్పందంలో చేర్చవలసి వుంటుందని అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు పత్రికా గోష్ఠిలో చెప్పారు.

అణ్వాయుధ పాటవపరీక్షల నిషేధం విషయంలో అజమాయిషీ పద్ధతులనుగురించి వచ్చే నెలలో నిపుణులు సోవియట్ ప్రతినిధులతో జెనీవాలో చర్చలు జరుపుతారు. ఆ చర్చలకు సన్నాహం చేస్తున్న నిపుణులమాటలనుబట్టి చైనాలో తనిఖీ కేంద్రాల ఆవశ్యకత కనిపిస్తోందని డల్లెస్ చెప్పారు.

చైనా ప్రధాన భూభాగంలో రష్యావారు పాటవ పరీక్షలు జరిపే అవకాశంవుందనీ, అలాంటప్పుడు అనేక రాజకీయ సమస్యలు ఉత్పన్నం కావలసనీ డల్లెస్ అన్నారు.

ఇప్పుడు అమెరికా చైనాను గుర్తించలేదు. అందుకని ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో తనకు తోచడంలేదనికూడాడల్లెస్ అన్నారు.

ఒక్క రష్యా, చైనాలలోనే కాక ఆస్ట్రేలియా, పసిఫిక్ దీవులు, బహుళ సహకార ఎడారిలోకూడా తనిఖీ కేంద్రాలు కావాలని విరాస సాంకేతిక నిపుణులు కోరవచ్చునని చెప్పారు.

రష్యావారు తమ పాటవ పరీక్షా కేంద్రాన్ని పొరుగు దేశానికి మార్చడం అమెరికాకు సమ్మతం కాదన్నారు. ఈ అన్నిచోట్లా తనిఖీ మండలాలు కావాలని నిపుణుల కోరే పక్షంలో పరిష్కరించదగు రాజకీయసమస్యలు చాలా ఎదురవుతాయన్నారు.

ఇకర ఒప్పందాలేవీ లేకుండా కేవలం పాటవ పరీక్షల నిషేధం మీద మాత్రమే రష్యాతో ఒప్పందం కుదుర్చుకోవడంవల్ల ఎక్కువ లాభముండదన్నారు.

పాటవ పరీక్షలపై కుదిరే ఒప్పందంవల్ల నిరాయుధీకరణ సమస్యకాని, ఆయుధాలపై పరిమితిని పెట్టే సమస్యకాని పరిష్కారం కాదు. దానివల్ల అణ్వాయుధాలు పేరుకొనిపోతాయి. వాటి నేం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది.

ఆకస్మిక దాడులను నిరోధించడానికి తగు తనిఖీ ఏర్పాటుచేయడం అవసరం. అణుశక్తి పదార్థాల ఉత్పత్తిని నిలుపుదల చేయడానికి ఒక తేదీని నిర్ణయించాలి. సాంప్రదాయక ఆయుధాలకుకూడా ఒక పరిమితి పెట్టాలి అని డల్లెస్ అన్నారు.

డిగోల్‌తో చర్చకు ఐక్ ఉత్సుకత

డల్లెస్ వెల్లడి

వాషింగ్టన్, జూన్ 10

ఫ్రెంచి ప్రధాని జనరల్ డిగోల్‌ను కలుసుకొని సంభాషించడానికి అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తహతహలాడుతున్నట్లు అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ నేడు ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

అయితే ఉభయుల సమావేశానికి ఇంకా తేదీ నిర్ణయం కాలేదన్నారు. డిగోల్ ఇప్పుడు స్వదేశ వ్యవహారాలతో తలమునకలౌతున్నారు. ఆయనకు కొంత తీరిక లభించినమీదట ఈ సమావేశం జరుగుతుందని డల్లెస్ చెప్పారు.

యువజన నాయక శిక్షణ శిబిరం

సిమ్లా, జూన్ 10

కేంద్ర విద్యాశాఖవారిచే నడుపబడుతున్న యువజన నాయక శిక్షణ శిబిరానికి పంజాబ్ విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ సి. జోషి నేడు శంకుస్థాపనకొండల మధ్య ప్రారంభోత్సవం చేశారు.

ఈ శిబిరం జూన్ 23 వరకు వుంటుంది.

విద్యాసంస్థలలో యువజన సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు, కొంతమంది విద్యార్థులకు, కళాశాల అధ్యాపకుల బృందానికి కొద్దికాలంపాటు తర్ఫీదు నివ్వేందుకే యిటువంటి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయి.

ఫ్రెంచి మంత్రివర్గ సమావేశం

పారిస్, జూన్ 9

జనరల్ డిగోల్, ఆయన మంత్రివర్గం నేడు 45 నిముషాలపాటు సమావేశమై ఇటీవల ప్రభుత్వం చేసిన కొన్ని నియామకాలను ధృవపరిచింది.

సమావేశానంతరం సమాచార శాఖమంత్రి ఆండ్రీ మార్‌రాక్స్ పత్రికలవారితో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"మంత్రివర్గ సమావేశంలో ఎలాంటి చర్చలూ జరగలేదు. నెపోలియన్ కాలంలో వలెనే లాంఛనంగా అన్నీ ఆమోదించడం జరిగింది."

కొన్నిప్రశ్నలకు ఆయనసమాధానం చెప్పుకొందరు పూహించినట్లుగా ఈ మంత్రివర్గ సమావేశంలో మొరాక్కో, ట్యునీషియాలతో వుండవలసిన సంబంధాలను గురించి చర్చలు జరపలేదన్నారు. అలాగే రాజ్యాంగ సంస్కరణల విషయమై రిఫరెండం, డిగోల్ - బ్రిటిష్ ప్రధాన మంత్రి మాక్మిలన్‌ల మధ్య జరుగవలసిన సమావేశం - మొదలుగా గల విషయాలను గురించి కూడా చర్చించలేదని ఆయన చెప్పారు.

కాశ్మీరులో ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకునిపై కేసు

నేడు, జూన్ 10

షేక్ అబ్దుల్లాకు అనుకూలంగా వుండే ప్లెబిసైట్ ఫ్రంటు స్థాపకుడైన మీర్జా అఫ్జల్ బేగ్‌పైనా, మరొక 20 మందిపైనా కాశ్మీరు ప్రభుత్వం పెట్టిన కేసు రేపటినుండి విచారణ ప్రారంభమవుతుంది.

కాశ్మీర ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి వీరు కుట్రపన్నారనీ, చట్ట విరుద్ధంగా కాశ్మీరును పాకిస్తాన్‌లో కలపడానికి వీరుప్రయత్నం చేస్తున్నారని వారిపై ఆరోపణలు చేయబడ్డాయి.

స్టాలిన్‌గ్రాడ్‌లో నేపాల్ రాజదంపతులు

లండన్, జూన్ 9

ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో పర్యటించుతున్న నేపాల్ దంపతులు నేడు కీవ్‌నుండి స్టాలిన్‌గ్రాడ్‌కు బయలుదేరివెళ్ళారని మాస్కో రేడియో తెలిపింది.

నేపాల్‌రాజ దంపతులు సోవియట్‌లో మూడు వారాలపాటు పర్యటిస్తారు.

రామనాథపురంలో ఘర్షణలు

ఒకరి మరణం

మధుర, జూన్ 10

రామనాథపురం జిల్లాలో, ఇరుక్కడకుడి గ్రామ పంచాయితీ ఎన్నికలలో, రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగి, ఒకరు చనిపోయారనీ, ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయనీ ఇక్కడకు తెలియవచ్చింది. పంచాయితీ ఎన్నికలలో ఓటు చేయడానికి ఒక వర్గంవారు వెళ్ళకుండగా ఎదురు పక్షంవారు ఆయుధాలతో వారిపై దాడి చేశారట. చనిపోయిన మనిషి గ్రామ దేవాలయ ధర్మకర్త

వాషింగ్టన్, జూన్ 10

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు అమెరికా సెనెట్ విదేశ వ్యవహారాల సమితిలో ప్రసంగించిన తర్వాత సెనెట్‌లో కూడా కొద్దిసేపు ప్రసంగించారు. ఈ ప్రసంగం సంతి నుండు ఎవరికీ తెలియదు బ్రిటన్-అమెరికాల స్నేహాన్ని ఉద్దేశిస్తూ ఆయన అక్కడ మాట్లాడారు.

సింహళంలో ప్రశాంత పరిస్థితి

న్యూఢిల్లీ, జూన్ 10

ఇటీవల భాషా వివాదాల వల్ల గత రెండు వారాలుగా సింహళంలో ఏర్పడ్డ అనిశ్చిత పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతంగా వున్నట్లు భారత హైకమిషనర్ కార్యాలయం నుండి యిక్కడకు వస్తున్న వార్తలను బట్టి తెలుస్తోంది.

సింహళంలో నివసిస్తున్న భారతీయులలో అత్యధిక సంఖ్య ప్రస్తుతం భారతదేశానికి రావాలని కోరుకోడం లేదని తెలుస్తోంది.

ఇటీవల సింహళ కల్లోలాలలో కొలంబో శివార్లలోని మెరాతువా ప్రాంతంలో ఒక భారతీయుణ్ణి చంపినట్లు వార్తలు తెల్పుతున్నాయి.

అనేకమంది తమిళులు కొలంబో నిర్వాసితుల శిబిరాలలో తలదాచుకున్నప్పటికీ, యిందులో భారతీయులని చెప్పదగ్గవారు 600 మంది కంటే తక్కువేవున్నారు. ఇందులో 525 మంది భారత హైకమిషన్ ఆధ్వర్యానవున్న నిర్వాసిత శిబిరాలలోనే తలదాచుకున్నారు. తదితరులు హైకమిషన్ అధికారులనుండి ఎట్టి సహాయాన్ని ఆశించలేదని తెలుస్తోంది.

రాధాకృష్ణ

(16 వ పేజీ తరువాయి)

పూలమాలవేసి సత్కరించారు. తర్వాత ఆయనకు పద్య కుసుమాంజలి సమర్పించ బడింది. ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీమద్ద రామకృష్ణారావు అందరికీ స్వాగతం పలికారు.

శ్రీ నుంకర కనకారావు ఆధ్వర్యంలో సంగీత సాహిత్యమందలి చేసిన కృషిని వివరిస్తూ తమ కార్యదర్శి నివేదిక చదివిన తర్వాత ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కందాళం శంకరం తమ ప్రారంభోపన్యాసం చదివారు. ఆయన తన ఉపన్యాసంలో సామాన్య మానవునికి కళలపై దృష్టి ప్రసరింపజేయడంలో అనుసరించవలసిన కృషిని ప్రశంసించారు. రేడియో, సినిమాల ప్రచారం సాంకేతిక విశేషాలు కన్నుమిందుటవల్ల ఎక్కువ ప్రజాదరణ పొందుతున్నదనీ, నాటకకళలో ప్రత్యేకత వున్నదనీ - నాటకం కాలక్షేపం కాదు, అది ఒక కళ అనీ, దాన్ని పోషించి బ్రతుకనివ్వాలనీ అన్నారు. పూర్వం రాజాదరణ నాటకాలకు లభించేది. ఇప్పుడు ప్రజలే రాజులు. ప్రజలు ఈ కళలను పోషించాలి అని ఆయన అన్నారు.

లెబనాన్‌పై భద్రతా సమితి చర్చ ప్రారంభం

సంప్రతింపులకోసం గడువిస్తూ కొంతకాలంవరకు తిరిగి వాయిదా

ఐరాస కార్యాలయం, జూన్ 11

లెబనాన్‌కి ఐరాస పరిశీలన సంఘాన్ని పంపించాలన్న తీర్మానంపై భద్రతాసంఘం నేడు కొంత చర్చ సాగించినమీదట సంప్రతింపులకోసమని ఆ చర్చను వాయిదా వేసింది.

చర్చ సందర్భంలో సోవియట్ ప్రతినిధి ఆర్కాడీ సోబోలెవ్ ప్రసంగిస్తూ లెబనాన్‌లో కల్లోలాలకు కారకులు బ్రిటన్, అమెరికాలకులే నని చెప్పారు.

లెబనాన్ అంతరంగ వ్యవహారాల్లో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం చేసుకొంటున్నదని లెబనాన్ విదేశాంగమంత్రి చేసిన వాదం బ్రిటిష్ అమెరికా పాలకుల వాదమేనని ఆయన అన్నారు.

అరబ్బు ప్రపంచంలో లెబనాన్ తమకు మంచి స్థావరంగా వుండగలదని సామ్రాజ్యవాదులు తలపోశారు. లెబనాన్ ప్రభుత్వం1951లోనే ఐసెన్‌హోవర్ సిద్ధాంతాన్ని ఆమోదించింది. మిగతా అరబ్ దేశాలన్నీ దాన్ని తిరస్కరించాయి.

లెబనాన్ అంతరంగ వ్యవహారాల్లో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం చేసుకొంటున్నదని చేసిన ఆరోపణలకు ఆధారాలు లేవు.

లెబనాన్‌పై విదేశీ దాడి ప్రమాదం వున్నమాట నిజమే. కాని ఈ దాడి పశ్చిమ దేశాలనుండి మాత్రమే వస్తోంది. లెబనాన్‌పై ఉమ్మడిగా దాడిచేయడానికి బ్రిటన్ అమెరికా పాలకులు తుమ్మక్కుయ్యారు అని సోబోలెవ్ వివరించారు.

రాష్ట్ర ప్రసంగం

సభలో తొలుత లెబనాన్ విదేశాంగమంత్రి చార్లస్‌మాలిక్ ఐక్య అరబ్ రిపబ్లిక్‌పై ఆరోపణలు చేస్తూ ప్రసంగించారు. అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఉమర్ లాత్తీ ఆ వాదనలన్నింటినీ ఖండిస్తూ ప్రసంగించారు.

మాలిక్ చేసిన ఆరోపణలకు ఆయన ఎట్టి ఆధారాలూ చూపించలేక పోయాడని లాత్తీ అన్నారు. అసలు మాలిక్‌కి తానుచేసే ఆరోపణలపై తనకే నమ్మకం లేదన్నారు.

అరబ్ రిపబ్లిక్ పత్రికలు, రేడియో కూడా లెబనాన్ ప్రజలను కవ్విస్తున్నాయని మాలిక్ చేసిన ఆరోపణను ప్రస్తావించి ఆయన విదేశీ వార్తా సంస్థలిచ్చిన వార్తలు ఆధారంగా ఈ ఆరోపణ చేశారన్నారు.

అరబ్ రిపబ్లిక్‌పై దాడికి పూనుకొన్నట్లు లెబనాన్ పత్రికలన్నీ వ్యాసాలు రాశాయనీ, వాటిని చదివితే అర్థమవుతుందనీ కూడా చెప్పారు.

అరబ్ రిపబ్లిక్ ఈ నిముషంలో లెబనాన్‌పై ఫిర్యాదు చేయకపోవడానికి అనేకధారాలున్నాయి. కాని మేం ఆపని చేయకపోవడం లేదు.

సోదర ప్రజలమధ్య ఏర్పడిన వివాదాన్ని సరళంగా పరిష్కరించుకొనడం మా అభిమతం అని లాత్తీ అన్నారు.

అంతకుముందు మాలిక్ ప్రసంగిస్తూ భద్రతాసమితి ఏర్పరిచిన సమావేశం జరిపి యీ తగాదాను పరిష్కరించాలని కోరారు.

సమితి సమావేశానికి ముందు వీరుట్‌కి లెబనాన్ రాయబారిగా ఆర్కాడీ సోబోలెవ్ ప్రసంగిస్తూ లెబనాన్‌లో కల్లోలాలకు కారకులు బ్రిటన్, అమెరికాలకులే నని చెప్పారు.

లెబనాన్ అంతరంగ వ్యవహారాల్లో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం చేసుకొంటున్నదని లెబనాన్ విదేశాంగమంత్రి చేసిన వాదం బ్రిటిష్ అమెరికా పాలకుల వాదమేనని ఆయన అన్నారు.

అరబ్బు ప్రపంచంలో లెబనాన్ తమకు మంచి స్థావరంగా వుండగలదని సామ్రాజ్యవాదులు తలపోశారు. లెబనాన్ ప్రభుత్వం1957లోనే ఐసెన్‌హోవర్ సిద్ధాంతాన్ని ఆమోదించింది. మిగతా అరబ్ దేశాలన్నీ దాన్ని తిరస్కరించాయి.

లెబనాన్ అంతరంగ వ్యవహారాల్లో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం చేసుకొంటున్నదని చేసిన ఆరోపణలకు ఆధారాలు లేవు.

లెబనాన్‌పై విదేశీ దాడి ప్రమాదం వున్నమాట నిజమే. కాని ఈ దాడి పశ్చిమ దేశాలనుండి మాత్రమే వస్తోంది. లెబనాన్‌పై ఉమ్మడిగా దాడిచేయడానికి బ్రిటన్ అమెరికా పాలకులు తుమ్మక్కుయ్యారు అని సోబోలెవ్ వివరించారు.

రాష్ట్ర ప్రసంగం

సభలో తొలుత లెబనాన్ విదేశాంగమంత్రి చార్లస్‌మాలిక్ ఐక్య అరబ్ రిపబ్లిక్‌పై ఆరోపణలు చేస్తూ ప్రసంగించారు. అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఉమర్ లాత్తీ ఆ వాదనలన్నింటినీ ఖండిస్తూ ప్రసంగించారు.

మాలిక్ చేసిన ఆరోపణలకు ఆయన ఎట్టి ఆధారాలూ చూపించలేక పోయాడని లాత్తీ అన్నారు. అసలు మాలిక్‌కి తానుచేసే ఆరోపణలపై తనకే నమ్మకం లేదన్నారు.

అరబ్ రిపబ్లిక్ పత్రికలు, రేడియో కూడా లెబనాన్ ప్రజలను కవ్విస్తున్నాయని మాలిక్ చేసిన ఆరోపణను ప్రస్తావించి ఆయన విదేశీ వార్తా సంస్థలిచ్చిన వార్తలు ఆధారంగా ఈ ఆరోపణ చేశారన్నారు.

అరబ్ రిపబ్లిక్‌పై దాడికి పూనుకొన్నట్లు లెబనాన్ పత్రికలన్నీ వ్యాసాలు రాశాయనీ, వాటిని చదివితే అర్థమవుతుందనీ కూడా చెప్పారు.

అరబ్ రిపబ్లిక్ ఈ నిముషంలో లెబనాన్‌పై ఫిర్యాదు చేయకపోవడానికి అనేకధారాలున్నాయి. అందులో అనేకధారాలున్నాయి. కాని మేం ఆపని చేయకపోవడం లేదు.

సోదర ప్రజలమధ్య ఏర్పడిన వివాదాన్ని సరళంగా పరిష్కరించుకొనడం మా అభిమతం అని లాత్తీ అన్నారు.

అంతకుముందు మాలిక్ ప్రసంగిస్తూ భద్రతాసమితి ఏర్పరిచిన సమావేశం జరిపి యీ తగాదాను పరిష్కరించాలని కోరారు.

సమితి సమావేశానికి ముందు వీరుట్‌కి లెబనాన్ రాయబారిగా ఆర్కాడీ సోబోలెవ్ ప్రసంగిస్తూ లెబనాన్‌లో కల్లోలాలకు కారకులు బ్రిటన్, అమెరికాలకులే నని చెప్పారు.

లెబనాన్ అంతరంగ వ్యవహారాల్లో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం చేసుకొంటున్నదని లెబనాన్ విదేశాంగమంత్రి చేసిన వాదం బ్రిటిష్ అమెరికా పాలకుల వాదమేనని ఆయన అన్నారు.

అరబ్బు ప్రపంచంలో లెబనాన్ తమకు మంచి స్థావరంగా వుండగలదని సామ్రాజ్యవాదులు తలపోశారు. లెబనాన్ ప్రభుత్వం1957లోనే ఐసెన్‌హోవర్ సిద్ధాంతాన్ని ఆమోదించింది. మిగతా అరబ్ దేశాలన్నీ దాన్ని తిరస్కరించాయి.

లెబనాన్ అంతరంగ వ్యవహారాల్లో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం చేసుకొంటున్నదని చేసిన ఆరోపణలకు ఆధారాలు లేవు.

లెబనాన్‌పై విదేశీ దాడి ప్రమాదం వున్నమాట నిజమే. కాని ఈ దాడి పశ్చిమ దేశాలనుండి మాత్రమే వస్తోంది. లెబనాన్‌పై ఉమ్మడిగా దాడిచేయడానికి బ్రిటన్ అమెరికా పాలకులు తుమ్మక్కుయ్యారు అని సోబోలెవ్ వివరించారు.

రాష్ట్ర ప్రసంగం

సభలో తొలుత లెబనాన్ విదేశాంగమంత్రి చార్లస్‌మాలిక్ ఐక్య అరబ్ రిపబ్లిక్‌పై ఆరోపణలు చేస్తూ ప్రసంగించారు. అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఉమర్ లాత్తీ ఆ వాదనలన్నింటినీ ఖండిస్తూ ప్రసంగించారు.

మాలిక్ చేసిన ఆరోపణలకు ఆయన ఎట్టి ఆధారాలూ చూపించలేక పోయాడని లాత్తీ అన్నారు. అసలు మాలిక్‌కి తానుచేసే ఆరోపణలపై తనకే నమ్మకం లేదన్నారు.

అరబ్ రిపబ్లిక్ పత్రికలు, రేడియో కూడా లెబనాన్ ప్రజలను కవ్విస్తున్నాయని మాలిక్ చేసిన ఆరోపణను ప్రస్తావించి ఆయన విదేశీ వార్తా సంస్థలిచ్చిన వార్తలు ఆధారంగా ఈ ఆరోపణ చేశారన్నారు.

అరబ్ రిపబ్లిక్‌పై దాడికి పూనుకొన్నట్లు లెబనాన్ పత్రికలన్నీ వ్యాసాలు రాశాయనీ, వాటిని చదివితే అర్థమవుతుందనీ కూడా చెప్పారు.

అరబ్ రిపబ్లిక్ ఈ నిముషంలో లెబనాన్‌పై ఫిర్యాదు చేయకపోవడానికి అనేకధారాలున్నాయి. అందులో అనేకధారాలున్నాయి. కాని మేం ఆపని చేయకపోవడం లేదు.

సోదర ప్రజలమధ్య ఏర్పడిన వివాదాన్ని సరళంగా పరిష్కరించుకొనడం మా అభిమతం అని లాత్తీ అన్నారు.

అంతకుముందు మాలిక్ ప్రసంగిస్తూ భద్రతాసమితి ఏర్పరిచిన సమావేశం జరిపి యీ తగాదాను పరిష్కరించాలని కోరారు.

సమితి సమావేశానికి ముందు వీరుట్‌కి లెబనాన్ రాయబారిగా ఆర్కాడీ సోబోలెవ్ ప్రసంగిస్తూ లెబనాన్‌లో కల్లోలాలకు కారకులు బ్రిటన్, అమెరికాలకులే నని చెప్పారు.

లెబనాన్ అంతరంగ వ్యవహారాల్లో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం చేసుకొంటున్నదని లెబనాన్ విదేశాంగమంత్రి చేసిన వాదం బ్రిటిష్ అమెరికా పాలకుల వాదమేనని ఆయన అన్నారు.

అరబ్బు ప్రపంచంలో లెబనాన్ తమకు మంచి స్థావరంగా వుండగలదని సామ్రాజ్యవాదులు తలపోశారు. లెబనాన్ ప్రభుత్వం1957లోనే ఐసెన్‌హోవర్ సిద్ధాంతాన్ని ఆమోదించింది. మిగతా అరబ్ దేశాలన్నీ దాన్ని తిరస్కరించాయి.

లెబనాన్ అంతరంగ వ్యవహారాల్లో ఐక్య అరబ్ రిపబ్లిక్ జోక్యం చేసుకొంటున్నదని చేసిన ఆరోపణలకు ఆధారాలు లేవు.

లెబనాన్‌పై విదేశీ దాడి ప్రమాదం వున్నమాట నిజమే. కా

వంశధార రిజర్వాయరు మహాసభ

ఆముదాలవలసలో జూలై 6 వ తేదీన ఏర్పాటుచేయాలని అఖిలపక్షసభ నిర్ణయం

కొత్తూరు, జూన్ 8

వంశధార రిజర్వాయరు మహాసభ జూలై 6 వ తేదీన ఆముదాలవలసలో ఏర్పాటు చేయాలని, అన్ని రాజకీయపార్టీ వాయకులను ఆహ్వానించాలని నిన్న ఇక్కడ జరిగిన అఖిలపక్ష సమావేశంలో నిర్ణయించారు. రాజకీయదేదాభిప్రాయాలతో నిమిత్తం లేకుండా ఇందుకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. శ్రీ సువ్వారి పద్మనాభప్పారావుగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కొత్తూరు, సోంపేట తాలూకాలు, పాతపట్నం తాలూకాలో పాపర, కె-బూరు, ఇచ్ఛాపురం తాలూకాలలో 22 గ్రామాలను ప్రభుత్వం కరువుప్రాంతంగా ప్రకటించకూడ, నీటి ఎద్దడి రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్నా, కరువు పరిస్థితులు విజృంభిస్తున్నా, జీవనిజనం కలవపోతున్నా ప్రభుత్వం రక్షణైన కదలకుండా ప్రదర్శిస్తున్న ఉపేక్షభావంపట్ల ఈ సమావేశంవారు తమ తీవ్ర నిరసన ప్రకటిస్తూ తక్షణమే యీ గ్రామాలకు కరువు నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు.

ప్రభుత్వం ఇంకా స్వాతంత్ర్యపరమైనదంగా మిగిలివున్న గ్రామాలతో సహా అన్ని గ్రామాలలో కరువు పనులు పునఃప్రారంభించాలి. నీటి ఎద్దడివున్న గ్రామాలకు లారీల ద్వారా నీరు సరఫరా చేయించాలి. అనావృష్టివలన ఏర్పడిన కరువు పరిస్థితుల కారణంగా "మానవాళి" పప్పు, నెట్టి మొదలగు అన్ని తరగతుల భూములకు పన్నులు రద్దుచేయాలి. పూర్తి రెమిషను ప్రకటించాలి. రైతులు విత్తనాలు కొనుక్కోవడానికి పాత అప్పులతో నిమిత్తం లేకుండా తక్కావీ అప్పులు సహాయం మంజూరు చేయాలి. సర్వే ఇనిలోమెంటు ప్రసక్తి తీసుకురాకుండా అన్ - సర్వే భూములకు కూడ సబ్సిడీ నూతుల పథకాన్ని మంజూరుచేయాలి. ప్రతి పంచాయితీ కేంద్ర గ్రామానికొక పోస్టు ఆఫీసు తెరవాలి.

సిద్దిపేట కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం

సిద్దిపేట, జూన్ 9

సిద్దిపేట కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం నిన్న జిల్లాలోని గింది. నూతన సభ్యులు 18 మంది ప్రమాణపత్రాలపై సంతకాలు చేశారు. తరువాత అభ్యర్థుల తో కమిటీ ఏర్పాటు చేయబడింది. శ్రీ వల్లా నరసింహారెడ్డి కార్యదర్శిగా, శ్రీ గుండు విఠల్ సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు.

ఇంకొల్లులో పిడుగుపాటు

ఇంకొల్లు, జూన్ 10

బాపట్ల తాలూకా ఇంకొల్లులో నిన్న తెల్లవారుజామున వర్షంతో పాటు పిడుగు పడింది. ఈ 700 ల విలువగల కోడిగుడ్లు, పెయ్యగూడ దగ్ధమయ్యాయి.

మంగళగిరిలో వడగాడ్పుల

వల్ల 8 మంది మరణం

మంగళగిరి, జూన్ 10

మంగళగిరిలో ఎండలు, వడగాడ్పులు తీవ్రంగా వున్నాయి. ఉష్ణోగ్రత 112 డిగ్రీలకు పైన వుంటున్నది. వడగాడ్పులవల్ల నడచిన 10 రోజులలోనే 8 మంది మరణించారు. ఇందులో ఒక మార్వాడీ వ్యాపారస్తుడు, ఒక టాక్సీ డ్రైవరు, ఇద్దరు చిన్నపిల్లలు వున్నారు.

ఉదయం 10 గంటలు దాటితే, ప్రజలు వీధులలో తిరగడానికి భయపడుతున్నారు. తీవ్రమైన వడగాడ్పులకు వెంకట్రావుపేట పబ్లిక్ బావులు కట్టిపోయినవి.

వర్షం ఎప్పుడు కురుస్తుందా అని ప్రజలు నిత్యమూ ఎదురుచూస్తున్నారు.

ఆటల పోటీలు

మంగళగిరి, జూన్ 10

మంగళగిరి యువజనసంఘం ఆధ్వర్యాన ఈ నెల 5 నుండి 8 వ తేదీవరకు ఆటల పోటీలు జరిగాయి. ఆటల పోటీ కార్యక్రమానికి శ్రీ నల్లూరి గోపాలకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు.

"బెస్ట్ లేబరర్" గా శ్రీ శంకరనాల వెంకటేశ్వర్లుగారిని నిర్ణయించారు. వీరికి రజిత పాత్రలు ఇవ్వబడతాయి.

బళ్ళారి మునిసిపల్

కార్మికుల సమ్మెనిర్ణయం

బళ్ళారి, జూన్ 9

బళ్ళారి మునిసిపల్ కార్మికులు ఈ నెల 15 వ తేదీ నుండి సమ్మెచేయాలనినిర్ణయించారు.

నిన్న టౌన్ హాలులో కార్మికులు సుమారు 700 మంది సమక్ష ముఖ్యవీధులగుండా ఊరేగింపు చేశారు. సాంబమూర్తి మైదానంలో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ ఎం. దానప్ప ఎం. ఎల్. ఎ అధ్యక్షతవహించారు. శ్రీ అరవిందుగారు ఉపన్యసిస్తూ కార్మికుల పోరాటానికి పుర ప్రజలందరు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికుల కోర్కెలను మునిసిపల్ అధికారులు వెంటనే అమలు జరపాలని కోరుతూ సభలో తీర్మానించబడింది.

1952 లో కార్మికులు తమ న్యాయమైన కోర్కెలకోసం 10 రోజులు పోరాటం సాగించి ఇంటి అలవెన్సు, డ్రెస్సు అలవెన్సు, ఇంక్రిమెంట్లను, ఇతర కోర్కెలను సాధించుకొన్నారు. వారికోర్కెల కనుగుణంగా పోయిన సంవత్సరం కరణం మునిసిపల్ అధికారులు కార్మికులకు జీతాలు చెల్లిస్తూ వచ్చారు. అయితే, 1957 నుండి వారికి రావలసిన ఇంటిబాడుగ అలవెన్సు, యూనిఫారం అలవెన్సు, వారికి చట్టప్రకారం రావలసిన ఇంక్రిమెంట్లను నిలిపివేశారు.

పట్టణ కైశాల్యం జనసంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. కాని తదనుగుణంగా కార్మికుల సంఖ్య ఎక్కువ చేయలేదు. అందువలన పట్టణం డొక్క కుచ్ఛిత పబ్బతింటున్నది. దీనికంతకూ మునిసిపల్ అధికారులే బాధ్యులు. రోజుకురోజు ఆహారపదార్థముల ధరలు పెరిగిపోతున్నాయి కాని వాటికనుగుణంగా కార్మికుల జీతాలు పెరగటంలేదు. పైగా మునిసిపల్ అధికారులు కార్మికుల యిండ్లపైపన్నులు పన్నులు వేశారు. ఈ పరిస్థితులలో పైగా కొందరు కాంటాక్టర్లు లంచగొండులై కార్మికులను పీడిస్తున్నారు.

ఈ పరిస్థితులను గూర్చి, వారి న్యాయమైన కోర్కెలగూర్చి మునిసిపల్ అధికారులకు ప్రభుత్వానికి ఎన్నిమార్లు విన్నవించుకున్నా నిర్లక్ష్యం చేస్తున్నారు. అందువలన అత్యంతరములేక జూన్ 15 వ తారీకున సమ్మె చేయడానికి మునిసిపల్ కార్మికసంఘం నిర్ణయించింది.

గొల్లపల్లెలో అగ్నిప్రమాదం

82 ఇళ్ళు దగ్ధం

పొడలి, జూన్ 9

పొడలితాలూకా తణ్ణుపాడుఫిర్కా గొల్లపల్లెలో ఈ నెల 4 వ తేదీ వుదయం 82 ఇళ్ళు తగులబడిపోయాయి. ముగ్గురికి పశ్చు కాలింది. వీరిని తణ్ణుపాడు ఆస్పత్రిలో చేర్పించారు.

దాదాపు 35 టన్నుల ధాన్యం, 500 బండ్ల గడ్డి, 9 దూడలు, 30 ఎకరాల దబ్బలు, రైతుల వ్యవసాయ పనిముట్లు, రు 1000 ల విలువచేసే బడిపిల్లల పలకలు (వ్యాపారివి), మరొక కంసాలియింట్లో 4 కిలోల కర్ర సామాను (రు 1000 లు) దగ్ధమయ్యాయి.

మొత్తం రు 80,000 ల నిలువ చేసే ఆస్తినష్టమైంది. నిన్నటి రోజు కావున సభ్యులు శ్రీ కాశిరెడ్డిగారు అక్కడికి వెళ్ళి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ విషయం తహశీల్దారుకు తెలియచేశారు. అగ్నిబాధితులకు సహాయపడాలని కోరారు. తగు చర్య తీసుకొంటానని తహశీల్దారు వాగ్దానం చేశారు.





సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు); కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి - ఎడిటర్, ప్రింటర్, & పబ్లిషర్: విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్-2.